నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 11. 2024 | www.navatelangana.com

టీయూ యూటీఎఫ్ అర్బన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్ నగర్ అర్బన్ మండల మహాసభ మంగళవారం జిల్లా యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె రవికుమార్ ఎన్నికల అధికారిగా, ఎస్.కిష్టయ్య పూర్వ మాజీ రాష్ట్ర కోశాధికారి ఎన్నికల పరిశీలకులుగా ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికలలో మండల అధ్యక్షలు గా ఎస్ హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా కే .చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కథలయ్య, రేవతి కోశాధికారిగా గులాం రసూల్ ఎన్నుకున్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ పంపిణీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులకు సైన్స్‌కిట్టును మంగళవారం మెట్టుగడ్డలోని ఆర్‌వీఎం మీటింగ్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఎంఓ దూకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా శాఖల ఆధ్వర్యంలో 80 మంది ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ పంపిణి చేశారు. 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని, సైన్స్ కిట్స్ ఉపయోగించి పేద విద్యార్థులకు ప్రయోగాత్మక బోధన చేసి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించాలని ఈ శిక్షణ ఉపయోగపడాలని తెలిపారు. పిల్లలమర్రి సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు పద్మావతి, జనరల్ సెక్రటరీ శంషీర్, అధ్యక్షులు, ఆనంద్, సైన్స్ అకాడమీ కోర్స్ డైరెక్టర్ స్రవంతి, ఫిజిక్స్ ప్రొఫెసర్ సత్యానంద్, డాక్టర్.రేవతి, ఆమెర్, పిల్లల మర్రి సైన్స్ ఫోరం సభ్యులు సాయి బాబా , రేవతి, అరుణ, రాములు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ముసాయిదాపై అభ్యంతరాల స్వీకరణ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్‌ల జాబితా పై ఈ నెల 7 నుంచి 12 వరకు అభ్యంతరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7 న గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీ లు,మండల పరిషత్ కార్యాలయంలలో ప్రచురించినట్లు తెలిపారు. ఈ ముసాయిదా పోలింగ్ స్టేషన్‌ల జాబితా పై ఈ నెల 7 నుండి 12 వరకు అభ్యంతరాలు ఉంటే సమర్పించాలని ఆమె సూచించారు.ఈ నెల 12 న మండల స్థాయిలో ఆయా మండలాల ఎంపీడీఓ లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 13న వచ్చిన అభ్యంతరాలు,ఆక్షేపణలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 17న జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది పోలింగ్ స్టేషన్‌ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డీపీఓ పార్థ సారథి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ,సురేష్,రాజ్‌కుమార్,సాదత్,రాజేందర్‌రెడ్డి,బి.ఎం.సామ్యూల్ పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో డెక్కన్



డెక్కన్ అకాడమీ మార్షల్ ఆర్ ఆధ్వర్యంలో ఇటీవలే జరిగిన మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్ర పద్మావతి కాలనీలో గల లిటిల్ ఏంజిల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ హెచ్. ఉజ్వల తెలిపారు. ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో లావణ్య, గణేష్, బంగారు పతకాలు, రామేశ్వరి, సాయి కృష్ణ, శివకుమార్ వెండి పతకాలు, గీతిక, అవంతిక, సంగీత, భానుప్రకాశ్, ప్రవీణ్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు పొందిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించి మెడల్స్ అందజేశారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను, డ్రాగన్ షోటోకాన్ కరాటే దూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలంబిన్ ఉమర్,చీఫ్‌ఎగ్జామినర్ అమ్రేష్ అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్‌ఎస్‌కే.మోసిన్,ఉపాధ్యాయులు శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, స్వాతి,రాఘవేందర్, వెంకటేష్ ఉన్నారు.

రాజ్యాంగ హక్కులని కాపాడుకోవాలి



నవతెలంగాణ హన్వాడ

మల్టి పర్పస్ విధానం రద్దు చేసి జీవించే హక్కు సమానత్వం స్వేచ్ఛ భద్రత వివక్ష బానిసత్వం నుండి మన రాజ్యాంగ హక్కులని కాపాడాలని తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి నాగన్న అన్నారు. మండలంలో తెలంగాణ గ్రామపంచాయతీ మల్టీపార్పస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 10మానవ హక్కుల దినం కాదు మానవ హక్కుల ఉల్లంగాణ అని అన్నారు జీవించే హక్కు సమానత్వం స్వేచ్ఛ భద్రత వివక్ష బానిసత్వం నుండి విముక్తి మన రాజ్యాంగ హక్కులని అన్నారు. కానీ కులవివక్ష మహిళా వివక్ష బాలికలు మహిళలు అప హరణాలు మానభంగాలు హత్యలు దళితులపై దాడులు జరుగుతున్నా యన్నారు. భూమి నీరు సహజ వనరులు పై హక్కులు లేకపోవడం నివాస యోగ్యమైన స్వంత ఇల్లు లేకపోవడం వైద్యానికి దూరమైపోవడం జరుగుతుందన్నారు. మల్టి పర్పస్ విధానం రద్దు చేసి వెంటనే ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు భూమి లేని పేదలకు 5ఎకరాలు భూమి ఇవ్వాలని కనీస వేతనలా చట్టం ప్రకారం 25వేల ఇవ్వాలన్నారు. వ్యవసాయం కూలీలకు రోజుకు 850దినసారి వేతనం ఇవ్వాలని అన్నారు 60సంవతరాలు నిండిన ప్రతి మహిళకు పురుషలకు 5000పెన్షన్ ఇవ్వాల న్నారు. కార్యక్రమంలో మల్టిపార్పస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు దర్పల్లి బాలకిష్టయ్య రాములు బాలమ్మ లక్ష్మి వెంకటయ్య పాల్గొన్నారు

మలబార్ గోల్డ్ , డైమండ్స్ 2వ వార్షికోత్సవం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశంలోని అతిపెద్ద బంగారు,,వజ్రాల రిటైల్ ఆభరణాలలో ఒకటైన మలబార్ గోల్డ్,మరియు డైమండ్స్ మహబూబ్‌నగర్ శాఖ, స్టోర్ 2వ వార్షికోత్సవాన్ని డిసెంబర్ 10 నుండి 19 డిసెంబర్ వరకు నిర్వహిస్తున్నట్లు మంగళవారం స్టోర్ డైరెక్టర్ అఖిల్ నిజాం, స్టోర్ మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం ఆలీ, బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా స్టోర్ ఇంచార్జ్ మాట్లాడుతూ స్వచ్ఛత ,నాణ్యత యొక్క ఉన్నత ప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన మలబార్ గోల్డ్ డైమండ్స్ అని తెలిపారు. సాంప్రదాయ ,సమకాలీన అభిరుచులకు అనుగుణంగా బంగారం, వజ్రం, వెండి, ప్లాటినం , విలువైన రత్నాలలో విస్తృత శ్రేణి ఉత్పత్తులను మా షోరూం అందిస్తుందన్నారు. వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్, ఫెయిర్ ప్రైసెస్, 11మలబార్ ప్రామిసెస్ వంటి కస్టమర్-సెంట్రిక్ ఇనిషియేటివ్‌లు డబ్బుకు విలువను, అద్భుతమైన విక్రయానంతర సేవలను అందించడం ద్వారా బ్రాండ్‌ను నగరంలో ప్రజాదరణ ఎంతో ప్రజాధరణ పొందుతుందన్నారు.పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, 100 శాతం హాల్‌మార్కింగ్ పాటిస్తున్నట్లు వారు వెల్లడించారు.. బంగారం యొక్క స్వచ్ఛతను ధృవీకరించడం,కస్టమర్లు సీనియర్ మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆటలతో.. ఆరోగ్యం

- క్రీడలు మానసిక, శారీరక ప్రశాంతతను పెంపొందిస్తాయి. : డీవైఎస్ఓ శ్రీనివాస్
- గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం.
- మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్
- సీఎం కప్ క్రీడలు ప్రారంభం



నవాబ్‌పేటలో..

నవతెలంగాణ- నవాబ్‌పేట

క్రీడలతోనే మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వం అభివృద్ధి చెందుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్, మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ అన్నారు ప్రతి ఒక్కరు ఏదైనా ఒక నైపుణ్యం కలిగి ఉంటారని అలాంటి నైపుణ్యాలను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ మండల కేంద్రము లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.పల్లె నుంచి ప్రపంచ స్థాయి దాకా క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలనే సదుద్దేశంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని సూచించారు.సంబదించిన క్రీడలలో విన్నర్,రన్నర్ లకు మొదటి రెండవ బహుమతులను మోమెంటోలు, పథకాలను క్రీడాకారులకు అందజేశారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయిలో సంబంధించిన క్రీడల్లో ఆడేందుకు ఎంపిక చేసి పంపిస్తామని ఎంపీడీవో జయరాం నాయక్ ఎంఈఓ నాగ్య నాయక్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ ఆద్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని యువతీ యువకులు ఆయా గ్రామాల పాఠశాల విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ,ఖోఖో, రన్నింగ్,షాట్ ఫుట్, జావెలిన్ త్రో,డిస్కస్ త్రో, లాంగ్ జంప్ హై జంప్ సంబంధించిన క్రీడల్లో పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ ఎంపీఓ భద్రు నాయక్ ఎంఈఓ నాగ్య నాయక్ జీహెచ్ఎం దశరథ్ నాయక్ పీఆర్టీయు అధ్యక్షుడు యాదయ్య సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఓ జ్యోతి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పీఈటీలు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ కోట్ల రాజేష్ ఆంజనేయులు వెంకటయ్య నర్సింహులు శివ కుమార్ శ్రీనివాస్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్‌లో..

మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

నవతెలంగాణ మహమ్మదాబాద్

గ్రామీణ క్రీడాకారులను ప్రతిభను,నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తాసిల్దార్ తిరుపతయ్య,ఎంఈఓ రాజు నాయక్ లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం పోటీలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ వారు ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి మీ పాఠశాలలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు క్రీడలు ప్రోత్సహించడం వల్ల వారిలో మానసిక ఉల్లాసం పొందుతుందని అన్నారు.అనంతరం ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి,సుజాత, అబ్దుల్లా,మండల పిఆర్టియు టిఎస్ జనరల్ సెక్రటరీ పి శ్రీనివాస్,యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో మంగళవారం సీఎం కప్ క్రీడలు ప్రారంభమయ్యాయి. మండలంలోని పలువురు క్రీడాకారులు, యువకులు ఈ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచనున్నారు.ఈ సీఎం కప్ క్రీడా వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య, నరహరి, రమేష్, వెంకట్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తహసిల్దారు విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో మచ్చందర్, మండల విద్యాధికారి సుధాకర్ తదితరులు హాజరయ్యారు.

ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు.

నవతెలంగాణ నవాబ్ పేట..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ టోర్నీలో భాగంగా క్రీడాకారులకు ఎలాంటి గాయాలైన వెంటనే చికిత్స ఇచ్చేందుకు ముందస్తు జాగ్రత్తలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబ్ పేట ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులకు స్వల్ప గాయాలు కావడంతో వెంటనే అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శరభలింగం ఫార్మసిస్టు రాఘవేందర్ వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు నర్స లు ఉన్నారు.



పేర్లు మార్చడం కాదు ప్రజల తలరాత మార్చండి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కొత్తగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతిని చిన్న భిన్నం చేస్తూ పేర్లు మార్చడం కాదు ప్రజల తలరాత మార్చాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు తెలంగాణ చౌరస్తాలో తెలుగు తల్లికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర పాలకులపై సుదీర్ఘ పోరాటం చేసి ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణను మూడోసారి పాలిస్తున్న కాంగ్రెస్ పాలకులకు ప్రజల కష్టాలను గాలికి వదిలేశారని ఆరోపించారు. వారు అధికారం చేపట్టి ఏడాది అవుతున్న ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.వానాకాలంలో పండించిన దాన్యం రైతుల రోడ్డుపైన పోసుకున్న కొనుగోలు కేంద్రాలు లేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు.జిల్లాలో ప్రజలకు కావలసింది రాజకీయ విమర్శలు కాదని, తాగునీరు, సాగునీరు మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. యాదవులకు ఇస్తామన్నా రెండు లక్షలు, ముదిరాజులకు ఇప్పటివరకు చేప పిల్లల పంపిణీ కాలేదని, మైనార్టీ సోదరులకు షాదీ ముబారక్, బంగారు ఇవ్వాలన్నారు. వృత్తి దారులకు ఇచ్చిన హామీ లను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విగ్రహాలకు పేర్లు మార్చి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్గౌడ్, మాజీ మూడు చైర్మన్ గంజి వెంకన్న ,పట్టణ అధ్యక్షులు శివరాజ్ పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహ మార్పు పై బీఆర్ఎస్ నిరసన

నవతెలంగాణ- జడ్చర్ల

తెలంగాణ తల్లి విగ్రహానికి రూపురేఖలు మార్చి అవమాన పరిచిన కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ ధోరణికి నిరసనగా మంగళవారం రోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ,బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ శ్రేణులు. అనంతరం శ్రీకాంతాచారి విగ్రహం వద్ద తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు.



బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్ బిల్డింగ్ మార్చండి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్ నూతన బిల్డింగ్ కు షిఫ్ట్ చేయాలనీ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఏవో శంకర్ కి వినతి పత్రం ఇచ్చామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో కలెక్టర్ కార్యాలయం లో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీటింగ్ ఏర్పాటు చేసినపుడు నిరంజన్ ఎస్ఎఫ్ఐ నాయకులు హాస్టల్ బిల్డింగ్ కూలీపోతుందనీ ఆయన దృష్టికి తీసుకుపోయామని తెలిపారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వల్ల టీం స్పందించి హాస్టల్‌నీ సందర్శించామన్నారు.కానీ ఇప్పటి అధికారులు స్పందించడం లేదని అన్నారు.విద్యార్థులు చాలా మంది హాస్టల్ లో ఉండడానికి ఇబ్బంది పడుతున్నారు. ఎప్పుడు కూలీపోతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. హాస్టల్ బిల్డింగ్ త్వరగా షిఫ్ట్ చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు.బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కూడా మాటలకే పరిమితమ య్యారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భారత్ ఉపాధ్యక్షుడు నందు నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడో నెల ఫించన్



నవతెలంగాణ- నవాబ్ పేట

జేకే ట్రస్టు ఆధ్వర్యంలో 3వ నెల వృద్ధులకు దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ మంగళవారం రోజు వృద్ధులకు దివ్యాంగులకు 100 రూపాయల చొప్పున 126 మంది లబ్ధి దారులకు జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి ఆధ్వర్యంలో పింఛన్లు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్ వ్యాపార సంఘ అధ్యక్షులు సుధాకర్ చారి,మండల కాంగ్రెస్ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ చైర్మన్ పుట్టి ఆంజనేయులు,ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ దీపిక, ఆఫీస్ ఇంచార్జ్ నాగలింగం,ట్రస్ట్ ప్రచార కార్యదర్శిలు జోగు చందు,డీకె రఘు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయితీలోని నందిగామలో తూర్పాటి కొండమ్మ(46) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,నారాయణగౌడ్, ఆంజనేయులు గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.



బహుజన సమరయోధుడు పండుగ సాయన్న



- ఐక్యవేదిక కన్వీనర్ ఎంపీ ప్రవీణ్ కుమార్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు పండుగ సాయన్న అని ఐక్యవేదిక కన్వీనర్ ఎంపీ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎంపీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాబిన్ ఫుడ్ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పక్షపాతి భూస్వాముల పెత్తందారులు వర్గాల ద్వారా దోచి అంతా పేదవారికి పంచిపెట్టిన విప్లవ యోధుడు పండుగ సాయన్న అని కొని ఆడారు. ఈ సమాజంలో అన్యాయానికి గురవుతున్న ప్రతి ఒక్కరు జ్ఞాపకం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ నాయకులు రవి కిరణ్, రియాజుద్దీన,. పాలమూరు పూలే అంబేద్కర్ జాతర అధ్యక్ష కార్యదర్శులు బోయపల్లి నరసింహ మామిడి సామ్యూల్, లేబర్ సంఘం అధ్యక్షులు గడ్డమీద గోపాలకృష్ణ ,బొర్రాసురేష్ కుమార్, బహుజన మహనీయుల శోభాయాత్ర అధ్యక్షుడు పాతూరు రమేష్, దినేష్ కుమార్, విజయ్ కుమార్, వెంకట్ రాములు శ్రీకాంత్ ముదిరాజ్ సేవాలాల్ సంఘ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న వీర చరిత్ర

నవతెలంగాణ- నవాబ్ పేట

పాలమూరు జిల్లాలోని నవాబుపేట మండలం మెరుగోనిపల్లి లో జన్మించిన బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా పాలమూరు జిల్లాలోని తెలంగాణ చౌరస్తా దగ్గర ఆయనకు ఘనంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు నవాపేట్ శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న సేవలు మరువలేనివి అని దొరల దగ్గర దోచుకుని పేదల కడుపులు నింపిన పండుగ సాయన్న వీర చరిత్ర మరువలేనిది అని ఆయన కలలు కన్న బహుజన రాజ్యం కోసం మేమంతా పోరాడుతామని ఆయన అన్నారు. ఇందులో భాగంగా బుద్దిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ ప్రేమ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు .

పేదల ఆరాధ్య దైవం

మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

పండుగ సాయన్న పాలమూరు పేదల ఆరాధ్య దైవమని మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం పండగ సాయన్న 89వ వర్ధంతి సందర్భంగా పద్మావతి కాలనీలో ఉన్న వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ సాయన్న జీవిత విశేషాలను గ్రామీణ క్షేత్రాల్లో కథలుగా చెప్పుకుంటారని ఆమె తెలిపారు.బిభూస్వాముల ఆగా యిత్యాలు, రాజాకార్లు పేదల పై మోపే పన్నులను భారం నుండి, అక్రమంగా లాకున్న భూములను తిరిగి పేదలకు పంచారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వెంకటేష్, పెద్ద విజయ్, కౌన్సిలర్స్ విఠల్ రెడ్డి, ప్రశాంత్, అంజద్, పాషా, తిరుమల వెంకటేష్, హన్మంతు,రమేష్ సోదరులు పాల్గొన్నారు.





పోలీస్‌స్టేషన్ సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-ఆత్మకూరు

వార్షిక తనిఖీల్లో భాగంగా ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఎస్పీ రావుల గిరిధర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎస్పీకి సీఐ, శివకుమార్, ఎస్సై నరేందర్ పూల మొక్కలు అంద జేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ గారు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేష న్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్‌స్టేషన్ పరిసరా లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశా రు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరా లు జరుగుతున్నాయి, ఏఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్సై నరేందర్‌ని అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా పోచమ్మ వేడుకలు



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలం కర్విన తండాలో గిరిజనులు మంగళవారం పోచమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గిరిజన బాలికలు బోనాలతో ఊరేగింపుగా అమ్మ వారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ అనిత రాంచంద్రి నాయక్, కాంగ్రెస్ నాయకులు శివరాములు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని విద్యార్థు ల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మం దిరంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ తో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థలో నిత్యం విద్యార్థులను మోటివేషన్ చేసేందుకు కొంత సమయాన్ని కేటాయించాలని, విద్యా ర్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి ప్రతి విద్యాసంస్థలు క్రీడలకు ప్రత్యేకంగా సమయం కేటా యించాలన్నారు. నిత్యం ఆందోళనలో ఉండి, డిప్రెషన్ కు గురయ్యే విద్యార్థులను గుర్తించేందుకు ప్రత్యేకంగా అధ్యా పకులను నియమించాలని సూచించారు. వారికి సైకాల జిస్టుల ద్వారా మానసిక ధైర్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా విద్యార్థులు ఒంటరిగా ఉండే డిప్రెషన్‌లో ఉన్నట్లు గుర్తిస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న సైకాలజీ విభాగం సిబ్బంది సేవలు వినియోగించుకోవాలన్నారు. గెలు పోట ములను విద్యార్థులు అంగీకరించే విధంగా వారి మానసిక స్థితిని మలచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను నివారించవచ్చన్నా రు. మానసిక ఆరోగ్య సమస్యల కోసం 14416, బాలల సమస్యల గురించి నివేదించడానికి 1098 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా, అన్ని విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ హాస్ట ల్స్ లో విద్యార్థులకు వడ్డించే ఆహారం విషయంలో పరిశు భ్రతను పాటించాలని ముందుగా సూపర్వైజర్లు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆయన అన్నారు. హాస్టల్‌కి స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యులు, విద్యా ర్థులు ఆధ్వర్యంలోనే దించుకోవాలని, తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య ప్రభు త్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, అన్ని సంక్షే మ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి, హాజరైన అధికారులు

కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు

జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాం కట్టుదిట్ట మైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నా రు. మంగళవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీ ఎం, వీవీప్యాట్ గోదాంను త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలిం చారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శ కాలకు అను గుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గో దాంను తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పి స్తున్నా మన్నారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో తనిఖీలు చేస్తు న్నామన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జి.వెం కటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మ ణ్యం, తాసీల్దార్ రమేష్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు కుమారస్వామి, పరమేశ్వర చారి, బాలరాజు, వేణా చారి, జమీల్ తదితరులు ఉన్నారు.

మతతత్వ విధానాలను వీడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం మతతత్వ విధానాలను వీడనాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండల కేంద్రంలో వెంకటస్వామి అధ్యక్షతన మంగళవారం సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పుట్ట ఆంజనేయులు హాజరై మాట్లాడు తూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూనే మరోవైపు మతోన్మాదానికి దారి తీసే పన్నాగాలు పన్నుతూ మతాల మధ్య తగాదాలు సృష్టిం చడమే లక్ష్యంగా పరిపాలన చేయడం రాజ్యాంగ విరుద్ధ మన్నారు. దేశ అభివృద్ధి అంటే జాతి వనరులను ఉపయోగించుకొని నిరుద్యో గ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రైతు, కార్మిక, కూలీల సమస్యల పరిష్కరించడ'మన్నారు. బిజెపి ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ మతాల మధ్య తగాదాలను సృష్టించే విధంగా మణిపూర్‌లో మార ణ హోమం సృష్టిస్తుందని విమర్శించారు. బీజేపీ విధానాలకు, మతత్వానికి వ్యతిరేకంగా సీపీఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమ లుపరచడంలో విఫలమైందన్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయలేదన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు మాట్లా డుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ కింద పట్టణాల్లో పనులు కల్పించక పోవడం, రోజు కూలి రూ.600 పెంచుతామన్న పెంచకపోవడం, ప్రతి మహిళకు రూ.2,500 కౌలు రైతులకు ఆర్థికంగా ఆదుకుంటామని, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు 12,500 ఇస్తామని వాగ్దానం చేసి అమలుపరచకపోవడం వలన ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను, అదేవిధంగా వారు చెప్పిన 420 ఇతర వాగ్దానాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల ని, వృద్ధులకు, వితంతువులకు, గీత కార్మికులకు, దివ్యాంగులకు పెంచిన పింఛన్ డబ్బులు చెల్లించాలని , చిన్నంబావి మండలంలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.వెంకటేష్ మండల కమిటీ సభ్యులు ఎం.వెం కటస్వామి, దర్గా స్వామి, మహేష్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి

- డీఎంకు సీపీఎం నాయకుల వినతి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలంటూ సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం పరమేశ్వర చారి మాట్లాడుతూ గతంలో పాత బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలని, ప్రజలకు రవాణా సౌక ర్యం కల్పించాలని డిమాండ్ చేయగా అక్కడ ఉన్న షెడ్లు తొలగించారని తిరిగి ప్రయాణికుల సౌకర్యార్థం పాత బస్టాండ్‌ను పునరుద్ధరించాలంటూ డీఎంను కలిశామన్నారు. అక్కడ ఉన్నటువంటి చిరు వ్యాపారులకు సౌకర్యం కల్పించి బస్సులు బస్టాండ్ లోకి వెళ్లి బయటికి వచ్చే విధంగా చూడాలని బస్టాండులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షెడ్డు నిర్మాణం చేయాలని మంచినీటి వసతి కల్పించాలని కోరారు. స్పందించిన డిపో మేనేజర్ వేణుగోపాల్ 10 రోజుల్లో వినియోగంలోకి తెస్తామని అక్కడ ఉన్న చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగ కుండా వారికి సౌకర్యం కల్పిస్తామని బస్టాండ్‌లోకి వెళ్లి బయటకు వచ్చే విధంగా చేస్తామని కాంట్రాక్టర్ తో నేరుగా ఆయన మాట్లాడి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం పట్టణ నాయకులు డి.కురుమయ్య, జి.బాలస్వామి, జి.గట్టన్న, జి.మదన్ , ఏ.రమేష్, డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు సరికాదు

- మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ-మదనాపురం

ప్రభుత్వాలు మారినప్పుడల్లా తెలంగాణ తల్లి విగ్రహ మార్పు చేయడం సరికాదని మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మదనా పురం మండల కేంద్రంలో తెలంగాణతల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ సోనియా గాంధీని బలి దేవత, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టిన సీఎం రేవంత్ రెడ్డి నేడు వారిని ప్రసన్నం చేసుకోవడం కోసం విగ్రహ మార్పు చేయడం విడ్డూరమన్నారు. గతంలో కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన అధికార చిహ్నంను నాలుగున్నర కోట్ల ప్రజలు కలలుగన్న బం గారు తెలంగాణ, పచ్చని తెలంగాణ ప్రతిబింబించేలా రూపొందించడం జరిగిందన్నారు. పార్టీలు మారే చరిత్ర గలిగిన రేవంత్ రెడ్డి నేడు పదవిని కాపాడు కోవడం కోసం తెలంగాణ తల్లిని మార్చడం యావత్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను దెబ్బ తీయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని, నిర్బంధ పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్ల యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ సర్పంచులు వంగూర్ విజయేం దర్ రెడ్డి,కురుమూర్తి,ఆవుల బాలకృష్ణ, వెంకటన్నవెంకట్ స్వామి,శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలు శిక్ష

నవతెలంగాణ-మదనాపురం

డ్రంకెన్ డ్రైవ్‌లోఓ వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష పడిందని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన సయ్యద్ అక్బర్ ఆగస్టు 21న పోలీసులు చేపట్టిన డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో 200 రీడింగ్ దాటి పట్టు బడడంతో కేసు నమోదు చేసి మంగళవారం వనపర్తి జిల్లా కోర్టులో ప్రవేశ పెట్టగా జడ్జీ జానకి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

పండుగ సాయన్నకు ఘననివాళి



వీపనగండ్లలో నివాళి అర్పిస్తున్న మత్స్యకార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పండుగ సాయన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పం డుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లా డుతూ అధికారం అండతో పేద ప్రజలను దోచుకు న్న దొరలు, పెత్తందారులు, పటేల్ పట్వారీలను ఎదిరించి వాళ్లు దాచుకున్న సొమ్ము ను పేదలకు పంచిపెట్టిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య, సొసైటీ అధ్యక్షుడు నక్క వెంకటస్వామి, నాయకులు రామకృష్ణ వెంకటస్వామి, దర్గేష్, భాను చందర్, రాజు, యాదయ్య, నరసింహ, శేఖర్, మోహన్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో నివాళి అర్పిస్తున్న మత్స్యకార్మిక సంఘం నాయకులు

మదనాపురంలో..

మదనాపురం: ప్రజా వీరుడు పండుగ సాయన్న అని పీఏసిఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు అన్నా రు. మదనాపురం మండల కేంద్రం లోని గ్రంథాలయం ఆవరణలో మంగళవారం పండు గ సాయన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనాటి నిజాం నిరంకుశ అధికారాలను ఎదిరిస్తూ సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి పండుగ సాయన్న ప్రయత్నించాడన్నారు. నేటికీ ఆయన చరి త్రను పల్లె ప్రజలు గాన రూపంలో కథలుగా చెప్పుకుంటారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్‌పాడ్ కురుమూర్తి, గుగ్గిల్ల రాములు, రవి, బాలరాజు, వెంకటేష్, రాము, కృష్ణయ్య ఆయా గ్రా మాల ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- బీమా చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- పెబ్బేరు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుం టా మని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. మంగళవారం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన కార్య కర్తల కుటుంబాలకు మంజూరైన బీఆర్ఎస్ పార్టీ జీవితబీమా చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరమోని శేఖర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన భార్య జ్యోతికి రూ.2లక్షలు, కేశపాగ బొజ్జన్న రోడ్డు ప్ర మాదంలో మృతి చెందగా ఆయన భార్య గోపా లమ్మకు రూ.2లక్షలు, అదేవిధంగా బూడిద పాడుకు చెందిన గూడెం రాముడు విద్యుత్ షాక్ వల్ల మృతి చెందగా ఆయన తండ్రి గోకారికి రూ.2లక్షల బీమా చెక్కులు అంద జేసినట్లు తెలిపారు. కె.సి.ఆర్ కార్య కర్తల సంక్షేమం కోసం ముందు చూపుతో రైతు బీమా, కార్యకర్తలకు జీవిత బీమా కల్పించారన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారికి పెద్దకొడుకువల్లె అండగా నిలిచారని అన్నారు. బూడిదపాడులో న్యాయవాది కిషోర్ కుమార్ రెడ్డి, నరసింహరెడ్డి తదితరులు నిరంజన్ రెడ్డిని సన్మా నించారు. కొత్త సూగుర్ గ్రామములో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త జూదం రాజు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను పరామర్శిం చి తాను అండగా ఉంటానని పిల్లలను చది వించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

పెబ్బేరు మండల పరిధిలోని సూగురు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పలు విషయాలను నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రోజులు గడుస్తున్న ధాన్యం కొనుగోలు చేయడం లేదని, రెండు లక్షలకు పైగా ఉన్న వారికి రుణమాఫీ చేయలేదని, రైతు బంధు ఇవ్వలేదని నిరంజన్ రెడ్డి దృష్టికి తీసు కువచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మండల అధ్యక్షుడు వనం రాములు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మెన్ కర్రెస్వామి మాజీ జెడ్ పిటిసి పెద్దింటి పద్మ వెంకటేష్, గోపిబాబు సోషల్ మీడియా కన్వీనర్ మూర్తి నాయుడు, వీరస్వామి నాయుడు, వడ్డె రమేష్ మధు యాదగిరి జూదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన వికలాంగులు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న వికలాంగులు

నవతెలంగాణ -వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విక లాంగులకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచి ఇవాలని, తమ సమస్యలను పరిష్కరిం చాలంటూ డిమాండ్ చేస్తూ ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో హైదరా బాదులో నిర్వహించే ధర్నా కార్య క్రమానికి జిల్లా లోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున దివ్యాం గులు వాహనాలలో తరలి వెళ్లినట్లు ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: వికలాం గుల పెన్షన్ సాధన కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే ధర్నాకు మంగళవారం తరలి వెళ్లినట్లు ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటి సభ్యులు కోటకొండ చెన్నయ్య తెలిపారు. మదనాపురం మం డలం నుండి వెళ్లిన వాహనాలకు జెండా ఊపి ర్యా లిని ప్రారంభించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6000 పెన్షన్ ఇచ్చి ఆదుకుంటా మన్న రేవంత్ ప్రభుత్వం నేడు మాట తప్పిందని పెన్షన్ సాధన కోసం ధర్నాకు వెళ్లినట్లు ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీలో మంగళవారం జాతర మైదానంలోని మినీ స్టేడియంలో మంగళ వారం సీఎం కప్ క్రీడలు ప్రారంభమయ్యాయి. పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన వాలీబాల్, క్రికెట్ పోటల్లో మండల పరిధిలోని వివిధ గ్రామాల పాఠశాల విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ శశిధర్ మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి ఎంఈఓ బాలరాజు పిఈ టి సంతోష, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మదనాపురంలో..

మదనాపురం: మూడు రోజుల పాటు జరిగే సీఎంకప్ పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు. మదనా పురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం అధికారులు, నాయకులతో కలిసి సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడాపోటీల్లో ఆయా పాఠశాలల విద్యార్థు లు పాల్గొని తమ ప్రతిభ చాటారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఎంపీడీవో ప్రసన్న కుమారి, మండల విద్యాధికారి ఫారూఖ్ హుస్సేన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, నాయ కులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల కోసం

పోలింగ్ కేంద్రాల గుర్తింపు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

గ్రామపంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో 2,366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు అదనపు కలెక్టర్ జీ.వెంకటేశ్వర్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల అంశంపై మంగళవారం జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 260 గ్రా మ పంచాయతీల్లోని 2,366 వార్డులకు గాను మొత్తం 2,366 పోలింగ్ కేంద్రా లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీటిలో 200 లోపల ఓటర్లు ఉన్న పోలిం గ్ కేంద్రాలు 1,700 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 652 , 401 పైన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 14 ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలు పమని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపా రు. సమావేశంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

మదనపూర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏ.శ్రీనివాసులు విద్యార్థులకు మానసిక, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సంవత్సర పరీక్షల పై భయాందోళనలు చెందకుండా చదువు పట్ల శ్రద్ధ వహించి మానసికంగా దృ ఢంగా ఉండి ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణ కొరకు యోగా, మెడిటేషన్ చేయాలని ఫిజికల్ ఆటలు ఆడాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. అనం తరం ఆయన పాఠశాలలోని వంట గదిని సందర్శించి వంట సామాగ్రి, సరుకు లు, కూరగాయలను పరిశీలించారు. వంట చేసేవారు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మానసిక వైద్యురాలు డాక్టర్ పుష్పలత ఆరోగ్య జాబితా పరీక్ష నిర్వహించి విద్యార్థులకు మానసిక ఆరో గ్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీడబ్ల్యుఓ లక్ష్మమ్మ , మండల ఆర్‌బిఎస్‌కే వైద్య అధికారి డాక్టర్ నిసార్, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రైతులకు ట మోటా, క్యాబేజీ, ఉల్లిగడ్డ, మిర్చి తదితర కూరగాయల సాగు, యాజమాన్య పద్ధ తులపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సభ్యులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని ఆయన చాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా వారు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారుల కు కల్పిస్తున్న కార్పొరేషన్ బ్యాంకు రుణాలు సత్వరమే విడుదల చేయు విధంగా చర్యలు తీసుకోవాలని, పలు అంశాలపై చర్చించారు. ఆయనను కలిసిన వారి లో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ జిటి శ్యామ్, విశ్వం బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గొర్ల శైలన్ కుమార్, కేశపోగు సామెల్ తదితరులు ఉన్నారు.

పోచమ్మ దేవాలయం నిర్మాణానికి 50వేల విరాళాం

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

పట్టణంలో నూతనంగా చేపట్టనున్న పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ 50 వేల విరాళం అందజేశారు. గత బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ మాతా పోచమ్మ దర్శించుకుని లినూతన దేవాలయ నిర్మాణానికి ఒక లక్ష 51 వేల విరాళం ఇస్తానని ప్రకటించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం అందులో రేపు ఆలయం భూమి పూజ సందర్భంగా 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం చెక్కు అందజేశారు. కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య, ఉప్పల వెంకటేష్ సైన్యం బీఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్,హన్మ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహ,సత్యం, శ్రీనివాసులు, రాజశేఖర్,బాలస్వామి,రాజు, కిష్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల టీఎస్ యూటిఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఆయన సమక్షంలో నూతన మండల టీఎస్ యూటీఎఫ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ఎండి గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శిగా డి మల్లయ్య, ఉపాధ్యక్షులుగాకే సువర్ణ, ఎన్ రాజు కోశాధికారిగా వి లక్ష్మీపతి,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా బి పరమేష్ లను ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోపొట్లపల్లి మహేశ్ బాబు,జిల్లా కార్యదర్సులు చంద్ర శేఖర్, లక్ష్మణ్, టీఎస్ యుటిఎఫ్, కేజీబీయు సబ్‌కమిటీ జిల్లా అధ్యక్షురాలుసర్మద,నందీశ్వర్, జానకమ్మ సింగోటం, స్వామి,పరశురాముడు,నరేశ్, కలీం అహ్మద్,కరుణాకర్,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నిర్ణీత గడువులోగా సీఎంఆర్ బియ్యాన్ని అప్పజెప్పాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

నవతెలంగాణ -నాగర్‌కర్నూల్

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని రైస్ మిల్ యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.2021- 22-23 సంవత్సరానికి సంబంధించిన యాసంగి సీజన్ కు ఎఫ్సీఐ గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎమ్మార్) ఇవ్వని మిల్లర్లు 25శాతం పెనాల్టీ తో వచ్చే జనవరి 16 లోగా చెల్లించకుంటే అట్టి మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మిల్లర్లను హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ2022-23 రబీ సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ డిసెంబర్ 31 లోగా చెప్పాలని చెల్లించాలని, కే ఎం ఎస్ 2023-24(ఖరీఫ్ ,రబీ) సంబంధించిన బియ్యాన్ని డిసెంబర్ 15 లోగా అప్పచెప్పాలని, లేనియెడల రైస్ మిల్లర్ పై 6శాతం కేసులు, క్రిమినల్ కేసులు, రెవెన్యూ రికవరీ యాక్ట్ నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాసులు, మేనేజర్ రాజేందర్, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు

లారీ డ్రైవర్లతో ఎక్సైజ్ అధికారుల చర్చలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలోని మద్యం డిపో కు మద్యం తీసుకు వస్తున్న లారీ డ్రైవర్లతో మంగళవారం ఎక్సైజ్ అధికారులు చర్చలు జరిపారు. ఎక్సైజ్ సూపరెంటెండ్ గాయత్రి డిపో మేనేజర్ అబ్దుల్ వాసే స్థానిక ఎస్ఐ నరేందర్ రెడ్డి తో అంతర్గతంగా కొద్దిసేపు చర్చించారు. అయితే మద్యం డిపో ముందర ఆగి ఉన్న లారీల నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల మద్యం కాటన్ లు దొంగతనం చేశారు. మద్యం కాటన్లు దొంగతనం జరగడంపై ఇటీవల లారీ డ్రైవర్లు ఆందోళన కూడా చేశారు. ఎక్సైజ్ అధికారులు కొంత సమయం తీసుకుని మంగళవారం చర్చలు జరిపారు.ఆమె వెంట ఎక్సైజ్ సీఐ కళ్యాణ్ ఎస్ఐ బాలిశ్వరి డిపో అధికారులు లచ్చయ్య తదితరులు ఉన్నారు.

కస్తూర్బా బాలికల పాఠశాల పరిశీలన

నవతెలంగాణ పెంట్లవెల్లి



మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో వంట పదార్థాలను మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. అనంతరం మాజీ జెడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్లు చాలా బాధాకరమని వీటి పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యవైఖరిని వహిస్తుందో తెలియట్లేదని వారన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ విద్యాలయంలో సీట్ల కోసం ఎదురుచూసే విద్యార్థులు ఇప్పుడు ఆసుపత్రి లో బెడ్ ల కోసం పడి కాపులు కాయవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, పోతుల వెంకటేశులు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆగి ఉన్న డీసీఎం నుంచి డీజిల్ దొంగతనం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఆగి ఉన్న డీసీఎం నుంచి డీజిల్ దొంగతనం చేసిన సంఘటన సోమవారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన వట్టేపు మహేష్ ప్రతిరోజు తిమ్మాజిపేట నుండి మిడ్జిల్, ఊరుకొండ గ్రామాలలో ఉన్న వైన్ షాపులకు లిక్కర్ బీరు సరఫరా చేస్తారు. సోమవారం రాత్రి డీసీఎం లో డీజిల్ అయిపోగా నాగసాల గ్రామంలో ఉన్న పెట్రోల్ బంక్ లో 127 లీటర్ల పోయించుకొని ప్రతిరోజు లాగానే మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న పూలే విగ్రహం దగ్గర డీసీఎం (టీఎస్06 యుడి 7429) సోమవారం రాత్రి పార్కింగ్ చేశారు.మంగళవారం ఉదయం డీసీఎం స్టార్ట్ చేయగా స్టార్ట్ కాకపోవడంతో పరిశీలించి చూడగా డిజిటల్ ట్యాంక్ మూత తెరిచి ఉండడంతో డీజిల్ దొంగతనం అయిందని గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దొంగతనమైన డిజిల్ విలువ 12 వేల 246 రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

రేవంత్ రెడ్డికి నిరుద్యోగ కళాకారుల సంఘం హర్షం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగ కళాకారులను ఆదుకుంటామని చెప్పిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరుద్యోగ కళాకారుల నిరుద్యోగ కళాకారుల సంఘం ఇన్చార్జి తుపాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కళాకారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెలమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జులు మధ్యల అర్జున్, తుపాకుల వెంకటేష్,లింగస్వామి, శ్రావణ్, పరుశురాం,రామకృష్ణ, నిఘ రిపోర్టర్ సుల్తాన్, కాశి దాస్,చింతకుంట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌ను విధులకు హాజరు అయ్యేట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లి పల్లె దావఖానలో విధులు నిర్వహించడానికి నియమించిన డాక్టర్ ను తక్షణమే విధులకు హాజరు అయ్యేట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి నరసింహ డిమాండ్ చేశారు. తీగలపల్లి ,జనంపల్లి, బావయ్ పల్లి గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యల నుండి తప్పించడానికి తీగలపల్లి పల్లె దావఖానలో డాక్టర్ ను నియమిస్తే అక్కడ విధులు నిర్వహించకుండా కోడేరు పీహెచ్సి లో విధులు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తీగలపల్లి, జనంపల్లి, బావాయిపల్లి గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించడానికి నియమించిన డాక్టర్ ను తక్షణమే తీగలపల్లిలో విధులకు హాజరయ్యేటట్లు తగు చర్యలు తీసుకోవాలని లేనిచో మూడు గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ సభ్యులు శివశంకర వరప్రసాద్, తీగలపల్లి సీపీఐ(ఎం) నాయకులు రేనయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజంలో క్షయ వ్యాది వ్యాప్తిని అరికట్టాలి

నవతెలంగాణ బిజినేపల్లి

మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మంగళవారం క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరంను లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టాలని, క్షయ వ్యాధి తో మరణాలను సంభవించకుండా నిరోధించాలని అన్నారు. చాతిలో నొప్పి,రెండు వారాలకు మించి దగ్గు,బరువు తగ్గడం, ఆకలి మందగించడం,శ్వాస తీసుకోవడంలో సమస్య, అలసటవంటి ప్రధాన లక్షణాలు క్షయ వ్యాధిలో ఉంటాయని అన్నారు.దగ్గు శ్వాస కోస వ్యాధులు తీవ్రంగా ఉన్న ప్రతి ఒక్కరు కూడా అక్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో 26 మంది రోగుల నుండి తెమడ సేకరించి సిబి నాట్ పరీక్షకు జిల్లా కేంద్రానికి పంపారు.రక్త పరీక్షలు చేశారు.ఈ శిబిరంలో క్షయ వ్యాధి పర్యవేక్షకులు రాజకుమార్,ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్,డిప్యూటీ ప్యారా మేడికల్ అధికారి వెంకటయ్య, పర్యవేక్షకులు శశికళ ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం,గూట నగేష్,టి.యాదగిరి,పి. జ్యోతి,కార్యదర్శి పర్వతాలు,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, శివకుమార్,సురేందర్ హేమలత,ఆశా కార్యకర్తలు అనిత, నాగమ్మగ్రామస్తులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్వహణ పై అవగాహన

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరములో పారిశుద్ధ్యం వ్యక్తిగతం మరుగుదొడ్ల నిర్వహణలో, ఎంపికైన వారిని సన్మానించారు.ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజల సహకారంతో క్షేత్రస్థాయి లో ,మండల అధికారుల ద్వారా ప్రజల్లో పారిశుధ్యం పైన అవగాహన కల్పించడం, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా అలంకరించుకున్న వారిని గ్రామ, మండల స్థాయిలో గుర్తించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ, ప్రభుత్వాలు తాగునీరు పారిశుధ్యం మానవ హక్కులుగా గుర్తించడం జరిగిందని, ఇందుకుగాను ప్రభుత్వాలు, ప్రజలందరికీ సౌకర్యంగా ఉండేలా



పారిశుధ్య ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాలు గృహాలతో పాటుగా అన్ని ప్రజా స్థలాలు, పాఠశాలలు, అంగన్వాడీల్లో కచ్చితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమక్షంలో, అదనపు కలెక్టర్, దేవ సహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, చిన్న ఓబులేసు,ఎంపీ రామ్మోహన రావు, పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత మరుగుదొడ్డి అలంకరించుకున్న వారికి సన్మానించారు.

మంచిగా చదువుతే మంచి భవిష్యత్తు : కలెక్టర్

నవ తెలంగాణ- తెల్కపల్లి

మంచిగా చదువుతే మంచి భవిష్యత్తు కలెక్టర్ అన్నారు. ఉన్నతంగా రాణించాలంటే ప్రతి రోజూ పద్ధతి ప్రకారం చదివి దాన్ని వ్రాయడం అలవాటు చేసుకొంటే ముందు ముందు బాగా ఉపయోగపడుతుందని, అలా కాదు, నేను రోజూ చదువుతాను ఐనా 30 రోజుల్లోఎలా పునశ్చరణ చేయాలంటే తెల్లవారుజామున గ్రూపు సబ్జెక్టులు ఆ తరువాత భాషా విషయాలు గుర్తు తెచ్చుకుని చదవడం ద్వారా చదివినది గుర్తుండి పరీక్షల్లో బాగా వ్రాయగలుగుతారని కలెక్టర్ తెలిపారు.చిన్న ప్రశ్నలకు ఎంత మేర వ్రాయాలి పెద్ద వాటికి ఏ ఏ వివరాలు వ్రాయాలి లాంటివి టీచర్ల ద్వారా తెలుసుకోవచ్చుని, మన చేతి వ్రాత బాగుంటే పేపర్ దిద్దే వారికి సులువుగా అర్థమై మార్కులు ఇచ్చే అవకాశం కూడా ఉందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం మంచిగా వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ వసతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

తమ హక్కుల సాధన కోసం పోరాడే ఆశ వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపరాలని మండల ఆశా వర్కర్స్ యూని యన్ అధ్యక్షురాలు రాణి అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల హామీలు ఇవ్వడం తప్ప వారి సమస్యలను పరిష్కరించడంలో అన్ని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆమె అన్నారు. తమ సమస్యల కోసం చలో అసెంబ్లీకి వెళుతున్న నవ తెలంగాణ ఆశా వర్కర్లను స్థానిక పోలీస్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలి ంచా రని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కరుణ, నీలమ్మ, బలిశ్వరమ్మా, శారదా, అలివేలమ్మ, లింగమ్మ, కృష్ణవేణి,ఉమాబాయ్ ,తిరుపతమ్మ సుమలత, మాలిశ్వరి, పాల్గొన్నారు.

తెలకపల్లి : ఆశావర్కర్ల సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చలో కమిషనర్ కార్యాలయానికి బయలుదేరుతున్న ఆశా వర్కర్లను అర్ధరాత్రి అరెస్టు చేయడం దారుణమని సీపీఐ(ఎం) , మండల కార్యదర్శిగోపాసు లక్ష్మణ్, సీఐటీయూ మండల నాయకులు ఎం విజయ గౌడ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోవిలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశ వర్కర్ల కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని లెప్రసీ సర్వే



పల్స్ పోలియో పనులు చేయించుకొని సర్వే డబ్బులు ఇవ్వకపోవడం ఏంటనివారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వెల్దండ : ఆశా కార్యకర్తల సమస్యలపై సెక్రటేరియట్ ముట్టడిలో కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా ఆందోళన కార్యక్రమాలలో పాల్గొం టారనే సమాచారంతో వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని గ్రామాల ఆశ కార్యకర్తలను వెల్దండ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం నాయకు రాలు స్వప్న ,వెల్దండ మండల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి: కలెక్టర్

నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగి ందన్నారు.

ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయ తీలలో ముసా యిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 464, గ్రామ పంచా యతీలు, 4140, వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 4140, పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యం తరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుప వచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమా వేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండ లాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

సీపీఐ(ఎం) మూడో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల.. కే గీత అన్నారు. బిజినాపల్లి సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల.. కే గీత మాట్లాడుతున్న అచ్చంపేట పట్టణంలో డిసెంబర్ 14, 15 తేదీల్లో జరిగే నాగర్ కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా మహాసభ జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పొదిలరామయ్య శాఖ కార్యదర్శి శేఖర్ హను మంతు శుభాకర్ మహమ్మద్ డి మల్లేష్ వేణుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : సీపీఐ(ఎం) నాగర్కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 14 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి లాల్ మొహమ్మద్ బాబర్ ఆంజనేయులు మాసయ్య కృష్ణయ్య వెంకటయ్య రాములు తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని



మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేటలో జరిగే మహా సభలను జయప్రదం చేయాలని సీపీఎం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు . ఆ సందర్భంగా ఈశ్వర్, దశరథం మాట్లాడుతూ ఈ బహిరంగ సభ కు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు ,విశిష్ట అతిథిగా గోరేటి. వెంకన్న ఎమ్మెల్సీ, ప్రజా వాగ్గేయకారుడు , సీపీఎం





రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వేస్లీ , టి. సాగర్ , జిల్లా కార్యదర్శి వర్దం. పర్వతాలు హాజరు అవుతున్నారనివారు అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కాశన్న, రాణి బాలస్వామి, మద్దిలేటి,రాజేందర్, యూసఫ్, సుధాకర్,రాముడు,రేణుక,ఎల్లమ్మ,జ్యోతి,బాలమ్మ,బాలేశ్వరమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం కంసనిపల్లి గ్రామంలో మంగళవారం ప్రజలకు జిల్లా మహాసభలకు తరలిరావాలని దేశ్యా నాయక్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ప్రచారం చేశారు. డిసెంబర్ 14 అచ్చంపేట లో జరిగే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శివ కుమార్, గ్రామ నేతలు ఆలూరి రాములు, మాచర్ల రాములు, కలమందల లక్ష్మయ్య, నోముల మన్మథ గౌడ్, కుందేటి వెంకటయ్య, శాఖా కార్యదర్శి మాచర్ల రామస్వామి, హమాలీ సంఘం నాయకులు మడిశెట్టి నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్నవర్ధంతి

నవతెలంగాణ -కల్వకుర్తి

ముదిరాజు కులస్తుల కులదైవం పండుగ సాయన్న 134వ వర్ధంతిని పట్టణంలో ని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ



అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పండుగల సాయన్న 134వ వర్ధంతిని ఘనంగా మండల మత్స్యకార సంఘం నాయకుల, ముదిరాజ్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గడ్డికోకుల ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి సంగనముని ఆంజనేయులు. కొల్లాపూర్ మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు పసుపుల మల్లయ్య. సహాయ కార్యదర్శి పుట్టాంజనేయులు పెద్దకొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ గువ్వల రాములు. సాతాపూర్ అధ్యక్షులు కోల సత్యనారాయణ. పెద్దకొత్తపల్లి అధ్యక్షులు పెబ్బేటి రామస్వామి. మత్స్యకార సంఘం నాయకులు రాముడు సంధు పరమేష్. గోవిందు రమేష్. తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షకు ఏర్పాట్లను పూర్తి



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో ఈనెల 15,16 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే గ్రూప్2 పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తాసిల్దార్ జాకీర్ అలీ తెలిపారు. మంగళవారం మండల ంలో గ్రూప్ 2 పరీక్ష ఏర్పాట్లకు సంబంధించి అన్ని సెంటర్లను వారు పరిశీలి ంచారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సెంటర్లో 384, మంది, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాలలో 504 మంది, మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో360 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో216 మంది శాంతినికేతన్ విద్యాలయంలో288 మంది కేకే రెడ్డి పాఠశాలలో299 మంది, 6సెంటర్లలలో మొత్తం 2051 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జాకిర్ అలీ తో పాటు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామి ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెంట్ లు నిర్వాహకులు వి. రాజ మహేందర్ రెడ్డి, టి చంద్రకళ, ఎం ప్రకాష్ రెడ్డి, రష్మీ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం మార్చడంపై యావత్ తెలంగాణ ప్రజానీకం మండిపడుతుంది: ఎడ్మ సత్యం

నవతెలంగాణ కల్వకుర్తి టౌన్



తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చడాన్ని నిరసిస్తూ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు పట్టణంలోని పాలమూరు చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ నేతలు పాలభిషేకం చేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే అందుకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చడం సరికాదన్నారు, ప్రస్తుతం ఏర్పాటు చేసిన విగ్రహం సాధారణగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్య ప్రకాష్, బొజి రెడ్డి, సైదులు గౌడ్, బావాండ్ల మధు, తహెర్ అలి, నూనె శ్రీను, పార్టీ మాజీ సర్పంచులు వెంకటయ్య గౌడ్, రాములు, పార్టీ నాయకులు మరోజు మధు, పాల్గొన్నారు.

గుండాల గ్రామానికి స్వచ్ఛభారత్ మిషన్ అవార్డు..

నవతెలంగాణ- వెల్దండ



మండల పరిధిలోని గుండాల గ్రామానికి స్వచ్ఛభారత్ మిషన్ అవార్డు లభించింది. ఈ మేరకు మంగళ వారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రప ంచ మరుగుదొడ్ల దినోత్సవం ముగింపు సమావేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద మరుగు దొడ్లను నిర్మించుకొని సక్రమంగా వాడ డం, శుభ్రతత్వం పాటిం చడం లో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసి గుండాల గ్రామమునకు చెంది న భూజరాజు మణెమ్మ ను అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం,డిఆర్డిఒ చిన్న ఓబులేసూలు సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఈవో గోపాల్ నాయక్, వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎం పి వోలక్ష్మణ్ నాయక్,ఏపీఓ ఈశ్వర్ జి పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే సగరుల అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విజయలక్ష్మి

నవతెలంగాణ- తెలకపల్లి

ఐకమత్యంతోనే సగరుల అభివృద్ధి సాధ్యమని సగర సంఘం మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం రాత్రి మండల సగర సంఘం నూతన కమిటీని మండల కేంద్రంలో రాష్ట్ర సగర సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాబు సాగర్, నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల గౌరవ అధ్యక్షునిగా చీర్ల కిష్టయ్య, అధ్యక్షులుగా అతినవరపు జనార్ధన్,ఉపాధ్యక్షులుగా మొల్ల కురుమయ్య, ప్రధాన కార్యదర్శిగా మాదంశెట్టి ఉషన్న, సహాయ కార్యదర్శిగా వేముల గోవర్ధన్, కోశాధికారి చిలక రాజు సాగర్, ప్రచార కార్యదర్శి అతినారపు రాము, గౌరవ సలహాదారులు ఆవుల అంజయ్య, కార్యవర్గ సభ్యులు పోపోతులపల్లి లక్ష్మయ్య సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి రాజు మండల సగర సంగం సభ్యులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా తలసాని అనిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు.

నవతెలంగాణ - ఊరుకొండ



ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలబడుతున్న ఆపద్బాంధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఊర్కొండ మండలం బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన తాడెం కనకమ్మ(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, జనహృదయ నేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షన సహాయం కింద 5వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోక్తాల చంద్రశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు తాడెం ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, టి ఆంజనేయులు, టి శ్రీశైలం, జి జంగయ్య, టి రాజు, వెంకటయ్య కె తిరుపతయ్య, టి మల్లయ్య పాల్గొన్నారు.

శివుని గుట్ట ఆలయల మరమ్మతులకు రూ.25 వేల విరాళం..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రం సమీపంలోని శివుని గుట్ట ఆలయాల మరమత్తులకు వెల్దండ మాజీ ఎంపీటీసీ , అడ్వకేట్ చిందం కృష్ణయ్య రూ. 25వేల విరాళం మంగళవారం ఆలయ నిర్వాహకులకు అందించారు. శివుని గుట్ట ప్రత్యేకతలను భక్తులకు తెలియజేసే విధంగా ఆలయ నిర్మాణాలు రూపుదినుకు దాతలు సహకరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

నవతెలంగాణ 4
నమ్మిన తెలుగు దినపత్రిక
నారాయణపేట
బుధవారం | డిసెంబర్ 11, 2024 | www.navatelangana.com

వ్యక్తిత్వ వికాసానికి హక్కులను ఆయుధాలుగా వాడాలి

• జూనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ ఉమర్



నవతెలంగాణ - నారాయణపేట

హక్కులను ఆయుధాలుగా ఉపయోగించుకొని వ్యక్తిత్వ వికాసం దిశలో ముందుకు సాగాలని, ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మహమ్మద్ ఉమర్ అన్నారు. డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం విజయ అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్ లైన్ల అంశంపై మాట్లాడారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పీటీసీఎస్‌టీ) న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన , రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులపై తెలిపారు. హక్కులపై అవగాహన పెంచుకోవాలని వాటికి విఘాతం కలిగినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి సంపూర్ణ న్యాయం పొందాలని సూచించారు. న్యాయపరమైన సలహాలు, సూచనలు అవసరమైతే 15100 నంబర్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థులకు మానవ హక్కులకు సంబంధించిన కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, వెంకటేష్ రూరల్ పోలీస్ స్టేషన్, నారాయణపేట పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు, భాను ప్రకాష్, మంగళ, నిర్మల, లక్ష్మణ్, శశిరేఖ, ప్రతాప్, నర్సింహ, రఘు రామేశ్వర్ వెంకటేష్, పోలీస్ సిబ్బంది, %జూశ్రీజం% హన్నామ్మ, శారదా, రూపిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ స్వచ్ఛందంగా తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వమైన తెలంగాణ తల్లి విగ్రహంలో తలపైన కిరీటాన్ని, ఆభరణాలు, చేతిలో ఉన్న బతుకమ్మను ఇతర మార్పులు చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చడాన్ని మేమూ పూర్తిగా వ్యతిరేకిస్తునామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి , కౌన్సిలర్ గురులింగప్ప, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, షేర్పపల్లి రాములు, కన్న జగదీష్, బోయ లక్ష్మణ్, హన్మంత్ రెడ్డి, బుల్లెట్ రాజు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవం జోలికొస్తే .. ఎవ్వరిని వదిలిపెట్టం : మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతిసే విధంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి మొండి వైఖరికి నిరసనగా మంగళవారం మక్తల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ గుర్తుకు వస్తుందని, అలాంటి బతుకమ్మ ఆనవాళ్లు తొలగించడం దారుణం అన్నారు. తెలంగాణ ఆస్థిత్వం,ఆత్మ గౌరవం, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రగిలించిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం దుర్మార్గం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ కాంగ్రెస్ తల్లిని సకల మర్యాదలతో గాంధీ భవన్‌కు తరలించి, స్వరాష్ట్ర తెలంగాణ తల్లిని అంగరంగ వైభవంగా అదే సచివాలయంలో ప్రతిష్ఠించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమం లో మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ లు నరసింహ గౌడ్,రాజేష్ గౌడ్, మక్తల్ మండల బీఆర్ఎస్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి,మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మొగులప్ప, అన్వర్ హుస్సేన్, జగ్గలి రాములు, మారుతి గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, వన్నెకారి రాజు, జట్ల శంకర్, పురుషోత్తం గౌడ్, ఈశ్వర్ యాదవ్, జె.సాగర్, అశోక్ గౌడ్, సూతరి రవి, బండారి ఆనంద్ ,ఎండీ మన్నన్, ఉమాశంకర్‌గౌడ్, సాధిక్, హుస్సేనప్ప, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

గజలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ - మరికల్



మరికల్ మండల కేంద్రంలోని 1వ వార్డులో గజలమ్మ దేవత ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత, యస్. సూర్య మోహన్ రెడ్డి రూ.1,01,116ల విరాళం అందజేశారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న రూ.51000ల విరాళంను గజలమ్మ దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమములో మరికల్ పట్టణ మత్స్య కార్మికసంఘం అధ్యక్షులు కె.నారాయణ ,ఉపాధ్యక్షులు జంగిడి శ్రీని వాసులు , మేస్త్రీ కురుమన్న, మేస్త్రీ గోపి, కాటే కొండ ఆంజనేయులు, పి సత్యన్నా, పి రాఘవేందర్, రామకృష్ణ, ఏ రెడ్డిపల్లి తిరుపతయ్య, జంపుల కొండయ్య, సూరటి శ్రీనివాసులు, సురటి చంద్రశేఖర్, అడిగొని శేఖర్, జంగిడి రవి, ఏర్గడ్ పల్లి తిరుపతయ్య, మత్స్య కార్మిక కార్యవర్గ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పాక్షికంగా పంచాయతీ భవనం ధ్వంసం

• అధికారులుఅడ్డుకోవడంతో రాజకీయ నాయకులతో ఫెరవీలు

నవతెలంగాణ - క్రిష్ణా



మండలంలోని తంగడిగి గ్రామ పంచాయతీ భవనాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారు. గత రెండు రోజుల క్రింద గ్రామానికి చెందిన కొందరు నాయకులు ప్రస్తుతం ఉన్నా గ్రామ పంచాయతీ కార్యాలయన్ని కార్మికులతో రాత్రికి రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఉద్దేశం పూర్వకంగా ఆ స్థలాని దేవాలయంగా వాడుకోవడానికి గ్రామ పంచాయతీ అడ్డొస్తుందని పూనుకుని భవన పై కప్పును, పెచ్చులను కిటికీపై ఉన్నా సజ్జెలు, అక్కడక్కడా పాక్షికంగా ధ్వసం చేసినట్లు గ్రామస్తులు మంగళవారం ఆరోపించారు. మరుసటి రోజు గ్రామ కార్యదర్శి చూసి పంచాయతీ భవనాన్ని కూల్చడానికి మీరెవరని అడిగారు దీంతో అక్కడికి ఆపి, రాజకీయ నాయకుల ఫైరవీలతో జరపాలని కొనుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. నూతనంగా మంజూరైనా పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టక ముందే ఉపయోగంలో ఉన్నా పాత పంచాయితీ భవనాన్ని ఎల్లాంటి అనుమతులు లేకుండా కూల్చడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నించారు. నూతన భవనం నిర్మాణం అయ్యేదాకా ఉపయోగించుకునేందుకు అనుకూలంగా ఉన్నా భవనాన్ని స్థలమే దృష్టిలో పెట్టుకుని కూల్చేందుకు కుట్ర పన్నినట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా గట్టిగా స్థిరంగా ఉన్న పంచాయతీ భవనాన్ని ముందు ముందు అంగన్‌వాడీ భవనంగా మార్చుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా పంచాయతీ భవనం పాక్షికంగా కూల్చిన వారి కేసులు నమోదు చేసి చర్య రీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

రేపు చలో హైదరాబాద్



నవతెలంగాణ - నారాయణపేట

అంగన్‌వాడీలా సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 12న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ. వెంకట్రామారెడ్డి, బాల్‌రామ్‌లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలకు పెంచి, పింఛన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, పాత పద్ధతిలోనే హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, 24 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే విడుదల చేయాలని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అంగన్వాడీలకు చెల్లించాలని తదితర డిమాండ్లతో చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముసాయిదా జాబితాపై .. అభ్యంతరాలుంటే తెలుపండి



• అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ శాలం

నవతెలంగాణ - నారాయణపేట

ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీలను అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ శాలం కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 12 వ తేదీ లోపు తెలియజేయాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. జిల్లా పరిధిలో 280 జీ.పీలు, 2544 వార్డులకు, పోలింగ్ కేంద్రాలను ముసాయిదా జాబితాలో పొందుపర్చడం జరిగిందని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగు తుందని, జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,09,090 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. కొత్త ఓటర్లు ఒకే వార్డ్ లో ఉండాలి అని రాజకీయ ప్రతినిధులు సూచించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సమావేశంలో జెడ్పీ సీ.ఈ. ఓ. భాగ్య లక్ష్మి,డిప్యూటీ సీ.ఈ.ఓ. జ్యోతి, డీ.పీ.ఓ. కృష్ణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కాంగ్రెస్, బీ.ఆర్. ఎస్. బీజేపీ.,ఎం.ఐ.ఎంటి.డి.పీ,సీపీఐ(ఎం)ప్రతినిధులు పాల్గొన్నారు.

ధరణిలోని పెండింగ్ పనులు పూర్తి చేయాలి..

ధరణిలో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం ఆదేశించారు. మంగళవారం వీసీ హాల్‌లో తహసీల్దార్లతో ఫారం 6, 7, 8 పెండింగ్ పై ధరణి పై సమీక్షించారు. 6, 7, 8 ఫారాలపై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేయాలన్నారు. ధరణిపై ఏ సమస్యలు ఉన్నాయని తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. డాటా కరెక్షన్, మిస్సింగ్, సర్వే నంబర్లు ల్యాండ్ సీలింగ్ ఎలా చేస్తున్నారని అడిగారు. మ్యూటేషన్, సక్సేషన్ పై ఆర్ తీసి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, వివిధ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





నవతెలంగాణ - క్రిష్ణా / మక్తల్

మారుమూల గ్రామాలలో నివాసించే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందని, మారుమూల గ్రామాల పేద ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అంబులెన్సులను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ అధునాతన సాంకేతిక సేవలు కలిగిన అంబులెన్సును ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. వెనుకబడిన కృష్ణ మండలా అభివృద్ధికి రెండింతల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని, రైతులకు పంట రుణమాఫీతో పాటు వరికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నామని రైతు బాగుపడినప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజప్ప గౌడ, విజయ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పల్లె సురేష్, షేక్ సర్వరాజ్, నగప్ప, కృష్ణమూర్తి, నారాయణ, సిద్రాం సంతోష్ గౌడ, అచ్యుత్ రెడ్డి, తమ్మప్ప, భీమశంకర్, ఖాతల్ హుస్సేన్, సద్దాం, నాగేంద్ర, జవరాలల్ , వీరేష్, మహేష్, తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి..

మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల స్థాయి సీఎం కప్ క్రీడలను మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు . విద్యార్థులతో సరదాగా కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, మాజీ సర్పంచ్ చంద్రకాంత్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి



నారాయణపేటలో..

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. కాంత్ కుమార్ మాట్లాడుతూ నాడు పండుగ సాయన్న చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి ఆధిపత్య వర్గాలపై తిరగబడ్డ వీరుడు ధీరుడు పండుగ సాయన్న అని అన్నారు. ధనవంతుల, భూస్వాముల మెడలు వంచి తెచ్చి బీదలకు పంచి పెట్టిన ధీరుడు పండుగ సాయన్న అని అన్నారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ముదిరాజ్ బిడ్డకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సంక్లాపురం మల్లేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, వెంకటపతి, దొడ్డి కథలప్ప (కార్తీక్), నీల గంగప్ప, ఆకుల వెంకటప్ప మేస్త్రి, కాకర్ల భీమయ్య, పాండు పళ్ళ, గొడుగు లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ మారుతి వివిధ వార్డుల ముదిరాజులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్‌లోని స్థానిక ముదిరాజ్ భవనంలో పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోరాట పండుగ సాయన్న(రాబిన్ హుడ్)గారి పోరాట స్ఫూర్తియే నేటి సమాజానికి మార్గదర్శనం, మీ పోరాట స్ఫూర్తిని ఆయన చూపిన మార్గంలో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించడమే మనము ఆయానకిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ బంధు మిత్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- ధన్వాడ

తెలంగాణ రాబిన్ హుడ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతిని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహులు నాయుడు ముదిరాజ్ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చిట్టెం మాధవరెడ్డి పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘువీర్ యాదవ్ , నీరటి రామ చంద్రయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరటి నారాయణ , మాణిక్యాల శివరాములు, టప్పా భాస్కర్, నీరటి ఉషనప్ప , సంధరాజు , నీలి రాములు , నీరటి అశోక్ , గువ్వలపల్లి బాలస్వామి, చీరాల సుధాకర్ రెడ్డి , చిట్టెం రాఘవేందర్ రెడ్డి , నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్, ఎంతపీఏ కావాలి రాజు, ఎంఈపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి,, కేంచే నరేందర్ చాకలి గఫూర్ రామాంజనేయులు, మూల్టి రామాంజనేయులు, ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తాలో పండగ సాయన్న వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి పండుగ సాయన్న అని ఆయన సేవలను కొనియాడారు. అందరం ఆయన అడుగు జాడల్లో నడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బీ. వీరన్న, గొల్ల కృష్ణయ్య, మాజీ యువక మండలి అధ్యక్షులు జే మల్లయ్య, దండు రాములు, పీ. రామకృష్ణారెడ్డి, కాటే కొండ ఆంజనేయులు, పి సత్తయ్య, జి గోవర్ధన్, రామ కృష్ణ, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



ధన్వాడలో..



మక్తల్‌లో..

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ శివారు లోని సింగారం చౌరస్తాలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీడబ్ల్యూ ఓ అధికారి జయ, డీఆర్డీఓ పీడీ మొగులప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో సమానంగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఇందుకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వికలాంగుల రాజ్యాధికార సాధనా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగుల అన్ని రకాల సమస్యలకు రాజ్యాధికారమే పరిష్కారమని, దివ్యాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 3న దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్, అజీజ్ ఖాన్, రాధమ్మ, ఇలియాస్, బక్కవస్థల, వివిధమండలాల దివ్యాంగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మండల తెలంగాణ ఉద్యమ అవార్డు గ్రహీత హెచ్.నర్సింహా మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇవ్వాలని కోరారు. ఉద్యమ నాయకులను గుర్తించి వారికి స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగా పింఛన్ అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి ఉద్యమ నాయకులకు ప్రభుత్వ పథకాల ద్వారా న్యాయం చేయాలని కోరారు.

నేడు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు చివరి అవకాశం

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో శ్రీ వెంకట సాయి హైస్కూల్ లో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు 2024-25 సంవత్సరానికి 11/12/2024 వరకు అడ్మిషన్లు పొందవచ్చని శ్రీ వెంకట సాయి హై స్కూల్ కోఆర్డినేటర్ కె.చెన్నారెడ్డి సూచించారు. పదవ తరగతి పాస్ అయి ఉండి ఇంటికి దగ్గర పని చేసుకుంటూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేసుకోడానికి ప్రభుత్వం కలిపించిన వృత్తి ,విద్య కోర్సులు, ఓపెన్ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఈ మొబైల్ నెంబర్ 8341851534, 9985523526లను సంప్రదించాలని కోరారు.

'క్రిష్ణాను రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలి'

నవతెలంగాణ - క్రిష్ణా

మండల కేంద్రాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలని మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. బ్రిటిష్ కాలం నుంచి చరిత్ర కలిగిన కృష్ణా మండల కేంద్రం రెవెన్యూ గ్రామం లేకపోవడంతో ఇక్కడ నివసిస్తున్న గ్రామ ప్రజలు రైతులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఏ గ్రామ శివారును ఆ గ్రామానికి చేసి కృష్ణ రెవెన్యూ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ నూటికి నూరు శాతం కృష్ణ మండల కేంద్రాన్ని రెవెన్యూ శివారు గ్రామంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రేపు చలో హైదరాబాద్

నవతెలంగాణ - మక్తల్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీ ఆర్ గోవింద్ రాజ్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శ పుంజనూర్ ఆంజనేయులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పాలకు లక్ష రూపాయలకు పెంచి, పింఛన్ ,విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, పాత పద్ధతిలోనే హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి కనీస వేతనంరూ. 26 వేలు అమలు చేయాలని, 24 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే విడుదల చేయాలని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీ లోపల చెల్లించాలని , సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని తదితర డిమాండ్లతో చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునికి ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

యూత్ కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైనా కోరం మహేష్ రెడ్డిని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు కొక్కు లింగం , ఓబులాపూర్ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ , పగిడిమర్రి కే విష్ణు మూర్తి గౌడ్ , అబ్దుల్ ఘనీల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



నవ తెలంగాణ - ధన్వాడ

కళాశాల మైదానంలోనీ గ్రామ కంఠం భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఎంపీడీఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధన్వాడలో అధికార కాంగ్రెస్ , బీజేపీ నాయకులు గ్రామ కంఠం భూముల కబ్జాలకు పాల్పడుతున్నారని , గ్రామంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో అక్రమంగా ఆక్రమించి నిర్మించిన గోడలను తొలగించాలని వినతిలో పేర్కొన్నారు. గ్రామ కంఠం భూములను కాంగ్రెస్,బీజేపీ నాయకులు కబ్జాలు చేస్తుంటే పంచాయతీ అధికారులు మాత్రం కాంగ్రెస్,బీజేపీ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఆక్రమణ ధారులపై చర్యలు తీసు కోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కోశాధికారి జడల బాల్ రాజ్, సోషల్ మీడియా ఇన్‌చార్జీ అశోక్, బీఎస్పీ నాయకులు గౌతం,అజయ్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, రాము, యువక మండలి నాయకులు రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
బుధవారం డిసెంబర్ 11, 2024 www.navatelangana.com

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి అవమానపరిచిన తెలంగాణ ద్రోహి సీఎం

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి అవమానపరిచిన తెలంగాణ ద్రోహి సీఎం అనిబీ ఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి మొండి వైఖరికి నిరసనగా అయిజ మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ గుర్తుకు వస్తుందని అలాంటి బతుకమ్మ ఆనవాళ్ల తొలగించడం దారుణం అని అన్నారు. తెలంగాణ ఆస్థిత్వం, ఆత్మ గౌరవం, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రగిలించిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం దుర్మార్గం అన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ కాంగ్రెస్ తల్లిని సకల మర్యాదలతో గాంధీ భవన్‌కు తరలించి, స్వరాష్ట్ర తెలంగాణ తల్లిని అంగరంగ వైభవంగా అదే సచివాలయంలో ప్రతిష్టించి తిరుతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వాన్ని మార్చాలని చూస్తే కాలగమనంలో కొట్టుకుపోతారని అన్నారు. 2007లో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి ప్రతిరూపాన్ని ఆనాడు తెలంగాణ కవులు, కళాకారులు, విద్యావంతులు, ప్రొఫెసర్లు, తెలంగాణ ఉద్యమకారులు ఎన్నో చర్చలు జరిపి తెలంగాణతల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారని అలాంటి తెలంగాణ తల్లి విగ్రహాలు తెలంగాణాలో కొన్ని వేల గ్రామాలలో ఉన్నాయని, ఉద్యమ సమయంలో వేల విగ్రహాలకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో ఉన్న మేధావి వర్గం పూలదండలు వేశారని అన్నారు. ప్రతిష్టించిన కాంగ్రెస్ తల్లిని తమ పార్టీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌కు భద్రంగా పోలీస్ ఎస్కార్టుతో తరలిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకురాలు ప్రేమలత, పల్లయ్య, నాయకులు మాజీ జోగులాంబ ధర్మకర్త రమేష్‌బాబు, రంగు మద్దిలేటి, కుట్కనూర్ బిందాస్, బైనపల్లి ముక్తార్, మె ట్రో నరసింహులు , బీఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, టౌన్ మాజీ అధ్యక్షుడుకురువవీరేష్,మండల ఉపాధ్యక్షుడు ఎండీ మైబు, రాజు పాల్గొన్నారు.

పాఠశాల ప్రారంభం



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి ఆర్ఆర్ సెంటర్‌లో పాఠశాల బిల్డింగ్ లకపోవడంతో తాత్కాలికంగా శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ ,ఎంపీడీఓ , ఎంఈఓ నల్లారెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ మోహన్ రెడ్డిలతో కలసి విద్యార్థినులచే రిబ్బన్ కటింగ్ చేసి తాత్కాలికంగా పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని పర్మినెంట్ పాఠశాలను త్వరితగతిన నిర్మించే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కాంట్రాక్టర్‌చే పనులను ప్రారంభించే విధంగా కృషి చేస్తామని విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్థులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా వంట ఏజెన్సీ మెనూ ప్రకారంగా విద్యార్థులకు పౌష్టికహారం అందిం చడంతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని వంట ఏజెన్సీకి సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అయ్యస్వామీ, స్కూల్ టీచర్ ప్రభాకర్ పంచా యతీ కార్యదర్శి మారెప్ప, చిన్నోనిపల్లి గ్రామస్తులు శ్రీనివాసులు, కుర్వ నరసిం హులు, బసిరెడ్డి, జయరామ్ గౌడ్, తిమ్మరెడ్డి, రాఘవేంద్ర, వాగు భాయ్ ఈర న్న, బజారీ , రామచంద్ర గౌడ్,హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలి

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్




నవతెలంగాణ - మల్దకల్

వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా చూడాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్న విషయంపై ఆయన స్పందిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వీ. నర్సింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాదారులపై ఎంతటి పోరాటం చేయడానికి సరితమ్మ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ సిద్ధంగా ఉందని కబ్జాదారులను హెచ్చరించారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ రైతులకు గుండెకాయ లాంటిదని అన్నారు. , ఆక్రమణదారులు ఎంతటి వారైనా రైతుల పక్షాన యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని న్నారు.గత పది సంవత్సరాల నుంచి ఈ తతంగం నడుస్తూనే ఉన్నదని, జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షాన సరితమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, భాస్కర్ యాదవ్, డీ.ఆర్.శ్రీధర్, ఖలీం, కృష్ణ మూర్తి, కపత్రాల వెంకట్రాములు, నందిన్నె రాజశేఖర్, నారాయణ, వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కప్ ' మండల స్థాయి ఆటల పోటీలు

నవ తెలంగాణ - అయిజ రూరల్



సీఎం కప్ పోటీలలో భాగంగా మండల స్థాయి ఆటల పోటీలు తిక్క వీరేశ్వరస్వామి టెంపుల్ ప్రాంగణంలో నిర్వహి ంచారు. మండలంలోని 12 గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సి పల్ కౌన్సిలర్ , షేక్షావలి ఆచారి , రాణమ్మ , ఎంపీడీవో వెంకటయ్య, తహసీల్దార్ జ్యోతి, రాములు ఎం ఈఓ, మహమ్మద్ బషీర్ అహ్మద్ పీడీ, మండలంలోని ప్రైవేట్ పాఠశాలల , ప్రభుత్వ పాఠశాలల, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మానవ హక్కులను కాపాడుకుందాం

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద



నవతెలంగాణ - గట్టు

మానవ హక్కులను కాపాడుకుందాం అని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ స్వేచ్ఛగా బతకడం మానవుల జన్మ హక్కు అని, మహిళా హక్కులే మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ దేశంలో సగ భాగంగా ఉన్న మహిళల హక్కులు కాపాడాలన్నారు. విద్య వైద్యం అందుబాటులో ఉండటం, మహిళలలో రక్తహీనత , పౌష్టికాహారం, మహిళలపై హింస, లింగ వివక్ష లేకుండా పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని అన్నారు. రాజ్యాంగంలో ఏ హక్కులు పొందుపరిచి ఉన్నాయో ఆ హక్కులన్నీ సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలకు అందేటట్లు చేయడమే నిజమైన మానవ హక్కుల దినోత్సవం అని అన్నారు. మానవ హక్కులు, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, వివక్ష లేని సమా జం కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు జయమ్మ, అంజనమ్మ , నర సమ్మ , గోవిందమ్మ , కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

టీజీపీఎస్సీ గ్రూప్ - 2 పరీక్షలు నెల 15,16 తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ బీ.ఎం సంతోష్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ -2 పరీక్షలను రెండు రోజుల పాటు నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 10:00 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్‌లలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందు (ఉ. 08:30 నుంచి 9.30 గంటలకు) (మధ్యాహ్నం 2:00 నుంచి 2.30 గంటలకు) చేరుకోవాలని, అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ, డిసెంబర్ 16న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్-4 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్టు వివరించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు



చేయడం జరిగిందని, 9,610 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుంచి తమ హాల్ టికెట్లను ఈ నెల 9వ తేదీ నుంచి డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, అనుమతించడం జరగదని తెలియజేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డుతో పరీక్ష కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలను తూ చా తప్పకుండా పాటించాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-అలంపూరు

అలంపూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణంలో న్యాయమూర్తి మిథున్ తేజ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచినప్పుడు వారిని పోలీసులు ఏమైనా కొట్టారా అని, ఎవరైనా ఇబ్బంది కాని బలవంతం కానీ చేసారా అని అడగడం జరుగుతుందని, ఎక్కడైనా ఏ సందర్భంలోనైనా వారి హక్కులకు భంగం



వాటిల్లిందేమో అని తెలుసుకోవడానికే ఆవిదంగా అడగడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా, సమానత్వంగా సమాజంలో బతకడానికి మన రాజ్యాంగం లో అవకాశం కల్పించారని, అవన్ని మనకు జన్మతహా సంక్రమిస్తాయన్నారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, న్యాయవాదులు నారాయణ్ రెడ్డి , యూదుర్బాషా, తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులు, కరుణాకర్ రావ్, వెంకటేష్, రాజేశ్వరి, అలంపూర్‌కోర్ట్ ఏజీపీమధు,తాలూకా న్యాయ సేవాధికార సంస్థసిబ్బంది, ఏఎస్ఐ బాషా పాల్గొన్నారు.

ప్రేరణతో విద్యార్థుల భవిష్యత్

- జిల్లా ఎంప్లామెంట్ అధికారి ప్రియాంక

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థుల భవిష్య మెరుగుపడేందుకు ప్రేరణ, పోషక ఆహారం ఎంతో ముఖ్యమని జిల్లా ఎంప్లాంయమెంట్ అధికారి డా. యం. ప్రియాంక అన్నారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. గట్టు మండలం మాచెర్ల ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా ఎంప్లామెంట్ అధికారి డా. యం. ప్రియాంక ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెడ్పీ హెచ్ ఎస్ మాచెర్ల ప్రభుత్వ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ క్లా సులు నిర్వహి ంచామన్నారు. విద్యార్థులకు ఎస్.ఎస్.సీ పరీక్షల్లో విజయం సాధించడానికి పాటి ంచాల్సిన మెలుకువలు వివరించారు. విద్యార్థులకు ఆశక్తిని పెంపొందిస్తూ, వారి భవిష్యత్తు గురించి స్పష్టతనిచ్చేలా ఉపన్యాసం అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల వంట గదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, ఆహార పదార్థాలు కలు షితం కాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. భోజనాలు వండటానికి ముందే ప్రతి రోజు సరుకుల నాణ్యతను పరిశీలించుకుని వంటకాలు చేపట్టాలన్నారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సూచనలు అందించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. తాగునీటి స్వచ్ఛతకు ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిందిగా పాఠశాల సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీ.సీ.పీ.ఓ నర్సింహులు, ఎం.ఈ. ఓ నల్లారెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యా యులు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ - గట్టు

చిన్నారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం మండలంలోని బల్గేరా ,మాచర్ల గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రా మ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మండల స్పెషల్ ఆఫీసర్ డా, ప్రియాంక , బాలల సంరక్షణ జిల్లా అధికారి నర్సింహులు హాజరై మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ అనే ది గ్రామా, మండల, జిల్లాలో కొంత మంది వ్యక్తు లతో ఏర్పడే బృందం. బాలలపై ఏవిధమైన వేధిం పులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా సంతోషంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అన్నారు. ఈ కమిటీలు బాలల హక్కులను కాపాడడంలో, వారికీ ఎదురయ్యే సమస్యలు పరిష్కరించేందుకు పని చేస్తాయని అన్నారు. బాలలు బడికి వెళ్లాలా చూడడం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడడం, బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలు ఎలాంటి పనులకు వెళ్ల కుండా చూడడంతో పాటు బాలల ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తాయని అన్నారు. బాల్యం పిల్లల హక్కు అని వారందరూ స్వేచ్ఛయుత వాతావరణంలో పెరగాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపుల నుంచి రక్షించుకునేందుకు చైతన్యం కావాలన్నారు. ఈ సమాచారాన్ని 1098కు ఫోన్ చేసి సమా చారం అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాసంతి, పంచాయతీ కార్యదర్శి సురేష్, స్కూల్ హెడ్ మాస్టర్ వెంక టేశ్వర్లు, దీనావతి, ఆర్డీఎస్ ఎన్జీఓ సభ్యులు ధనలక్ష్మి, ఎంవీ ఫౌండేషన్ సభ్యులు శృతి, నర్సన్న, అంగన్‌వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు .

ఆదిశిలా క్షేత్రం బ్రహ్మాండ పురాణం

- రెండో తిరుపతిగా ప్రసిద్ధి
- బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆదిశిలా క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన మొదలకల్లు స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభోగంగా కొనసాగుతున్నాయి. నడిగడ్డన అతిపెద్ద జాతరగా పేరుగాంచిన ఈ జాతరకు సుమారు లక్ష మంది భక్తులు హాజరు కానున్నారు. శ్రీనివాసుడుఇక్కడ సతీసమేతుడై అనంత ఆశయాన మూర్తి వరహాస్వామి ఆంజనేయునితో కలిసి ఏకశిలపై స్వయంభుగా వెలిశాడు. ఇక్కడ ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధత్రయోదశి కళ్యాణోత్సవం, చతుర్ధశినాడు తెప్పోత్సవం, పౌర్ణమినాడు రథోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం..


ప్రతి యేడాది లాగే ఈ యేడాది మల్దకల్ తిమ్మప్ప(వెంకటేశ్వరస్వామి) బ్రహ్మోత్సవాలు ప్రారంభ మ య్యాయి. ఈ నెల 6 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా 13న కళ్యాణోత్సవం, 14న తెప్పోత్సవం, 15న రథోత్సవం నిర్వహిస్తున్నారు.ఈ నెల 20న బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయాధికారులు తెలిపారు.

ఆలయ చరిత్ర...

ఆదిశిలా క్షేత్రంగా పేరుగాంచిన మల్దకల్ బ్రహ్మాండ పురాణంలో గిరిశాచలం అని కూడా పేరు. కన్నడ భాషలో మొదలు అనగా ఆది అని కల్లు అనగా రాయి అని అర్థం. అలా పిలువబడిన మొదలకల్లు రానురాను మల్దకల్‌గా పేరుమారిందని పెద్దలు చెబుతుండేవారు. బ్రహ్మాండపురాణంలో బ్రహ్మదేవుడే ఒక శిలను సృష్టించి దానికి ఆదిశిలా అని పేరుపెట్టారు. అక్కడే పరమేశ్వరుడు ఘోర తపస్సు చేసి భగవత్ సాక్షత్కారం పొందాడని ప్రతీతి. ఇక్కడ కొలువైన వెంకటేశ్వరుడు కత్తిడాలుతో దర్శన మివ్వడంతో విశేషం.

మహిమాన్విత ప్రదేశం బయలుపడిన విధానం..

ఒకానొకొనాడు చింతచెట్ల సముదాయంతో అడవిని పోలి ఉండిన ఈ ప్రదేశానికి గద్వాల సంస్థానాధీశుడు నల్లసోమనాద్రి గుర్రంపై వేటకు వస్తుంటే ఒక ఆయన గుర్రం అకస్మత్తుగా నిలిచి పోయింది. ఎంత ప్రయత్నించినప్పటికి గుర్రం కదలక పోవడంతో ఆశ్చర్యపోయిన రాజు ఆ సమీప దగ్గరలో ఉన్న పశువులు మేపుకుంటున్న బోయబాలుడిని విచారి ంచగా దగ్గరలోని పొదలలో ఉన్న స్వయంభును చూపించాడని ప్రతీతి. తాను దేవాలయాన్ని అక్కడ నిర్మిస్తానని మొక్కుకొని గుర్రం ఎక్కగానే గుర్రం వాయువేగంతో ప్రయా ణించింది. ఆ తర్వాత



ఆయన ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకుందని చెప్పారు.

వాల్మీకులే ఇక్కడ పూజారులు..

తనకు దేవుడి విగ్రహం చూపించిన బాలుడికే నల్లసోమనాద్రి రాజు పూజ బాధ్యతలు అప్పగించారు. నాటి పూజారి కుటుంబం వారసులే నేడు దాదాపు వంద కుటుంబాలకు పైగా పెరిగి వారానికి ఒక కుటుంబం చొప్పున పూజారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాటి నుంచి నేటి వరకు వాల్మీకులే(బోయ కులస్తులు) పూజారులుగా కొనసాగుతున్నారు.

దాసంగం ఆనవాయితీ..

జాతర సమయంలో దేవునికి దాసంగం సమర్పించడం ఆనవాయితీ. కొత్తకుండలో బియ్యం, బెల్లంతో వంటకాన్ని తయారు చేసి కుండకు నామాలు వేసి భక్తితో పూజించి పలువురికి అన్నదానం నిర్వహించడం ఆనవాయతీ. భక్తులు ఆ కుండను ఇంటికి తీసుకెళ్లి పూజగదిలో పెట్టుకొని భగవంతునితో సమానంగా సంవత్సరం వరకు పూజిస్తారు. శ్రీనివాసునికి శమీ పత్రంతో పూజ చేసి దూపం వేసిన అంగారంను భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ నుంచే కాక కర్ణాకట, మహారాష్ట్రాల నుంచి తరలివచ్చి ఆపదమొక్కుల వాడిని దర్శించుకొని తమ మొక్కుబడులు తీర్చుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారం.



ఏడాది పాలనలో .. కాంగ్రెస్ అభివృద్ధి శూన్యం

- ఆర్ఎస్పీ ఫాలోవర్ బండారి రాజు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం అని ఆర్ఎస్పీ ఫాలోవర్ బండారి రాజు అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. ఆరు గ్యారెంటీలతో సహా బీసీ, ఎస్సీ, ఎస్టీ, డిక్లరేషన్‌లో ప్రస్తావించిన హామీలలో ఎన్నింటిని అమలు చేశారో.. ఎంతమందికి లబ్ది చేకూర్చారో సత్వరమే ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కమిటీల కాలయాపనలు, ధరణి పై కమిటీ, హైడ్రాపై కమిటీ, మూసిపై కమిటీ ,ఇలా ప్రతి దానిపై కమిటీలు అంటూ సమయాన్ని వృథా చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాబానగిరి రవి , బీఆర్ఎస్ యువ నాయకులు, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభు త్వం విడుదల చేసిన ప్రతి నియోజక వర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ గట్టు మండల కేంద్రంలోని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసియా ఖండంలోనే విద్యలో వెనుకబడిందన్న విషయం అందరికి తెలుసు అని అన్నారు. విద్యలో గట్టు మండలలోని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థానికంగా ఉండాలని డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం కాంట్రాక్టులో కమిషన్‌ల కోసం వేరే మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కంకణం కట్టుకు న్నారని విమర్శించారు. రోడ్డు రవాణా లేని అటవీ ప్రాంతంలో ఉన్న దగ్గర ఇంటిగ్రెట్ రెసిడెన్షియల్ స్కూల్ పెడితే విద్యార్థులు ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. అన్ని విధాలుగా రవాణా సౌకర్యం కలిగిన గట్టు మండలంలో నిర్మించాలన్నారు. వెంటనే గట్టు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలకేంద్రానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమరాజు, మోజేష్, తిక్కన్న పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నిర్వాహకంతో భయాందోళనలో తల్లి, పిల్లలు

నవతెలంగాణ - మల్దకల్



ఆర్టీసీ డ్రైవర్ నిర్వాహకంతో భయాందోళనకు గురైనట్లు మండలం తాటికుంట గ్రామానికి చెందిన ఓ మహిళ మంగళవారం ఆవేదన వ్యక్తం చే శారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నుంచి ఆయిజ మధ్యలో ఉన్న తాటి కుంట గ్రామ స్టేజి వద్ద ఓ మహిళ తన ఇద్దరు 3, 6 సంవత్సరాల పిల్లలతో నిరీక్షించి భయాందోళనకు గురైనట్లు తెలిపారు. గద్వాల నుంచి ఆమె సొంతూరు తాటికుంట గ్రామానికి గద్వాల జిల్లా కేంద్రంలో నుంచి ఆర్టీసీ బస్సు ఎక్కినట్లు తెలిపారు. తన భర్త గద్వాల గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర బస్సు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నాడని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర బస్సు ఎక్కడం కోసం మా వాళ్లు ఉన్నారని, బస్సు ఆపండి అని ముందుగానే బస్సు డ్రైవర్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. బస్సు డ్రైవర్ ఆస్పత్రి వద్ద బస్సు ఆపండని, నేనైనా బస్సు దిగుతా సార్ అని మొరపెట్టుకున్న వినిపించుకోకుండా బస్సు ముందుకి వెళ్లడంతో బస్సు కండక్టర్‌ను అడగగా నేనేం చేయలేనని సమాధానం ఇచ్చి నట్లు పేర్కొన్నారు. చేసేదేమి లేక తాటికుంట స్టేజి దగ్గర బస్సు దిగి మూడు కిలోమీటర్ల దూరం చిన్నపిల్లలతో ఉన్నా ఆమె భయాందోళనకు గురైనట్లు తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా ఆ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామానికి చెందిన సవరమ్మా కు చికిత్స నిమిత్తం రూ.23,000లు, రేవులపల్లి గ్రామా నికి చెందిన చికిత్స నిమిత్తం రూ.18 000 లను లెట్ పద్మమ్మ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, నాయకులు కురుమన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసి డెంట్ పురుషోత్తం రెడ్డి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆటలతోనే ఆరోగ్యమే : సూర్య ప్రతాప్ గౌడ్





పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో ఉత్సాహం,విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించాలని రాష్ట్రంలోని అన్ని మండల స్థాయి కేంద్రాలలో సీఎం కప్పు టోర్నమెంట్లను నిర్వహిం చినట్లు మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల వలన శరీర ఆరోగ్యమే కాక, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందని ఆయన అన్నారు. ఈ పోటీలలో వెన్న చర్ల గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎక్కువ బహుమతులు గెలుచుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. వెన్న చర్ల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు, విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించారని,షాట్ పుట్ ప్రథమ స్థానం బాలికలు ద్వితీయ స్థానం బాలురు బాలురు మొదటి స్థానం,600 మీటర్స్ ద్వితీయ స్థానం బాలురు 100 మీటర్స్ ప్రథమ స్థానం బాలికలు సాధించి గ్రామానికి మంచి పేరు తెచ్చారని, వీరిని పోషించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన అవసరం

-డీఈఓ రమేష్ కుమార్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాముఖ్యత ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి ఎంత ముఖ్యమో, కీలకమో తెలియజేసే భారత ఎన్నికల ప్రక్రియ గొప్పతనాన్ని పాఠశాల దశ నుండే విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో ఆవశ్యకత అని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే భారత ఎన్నికల నిర్వహణ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉద్దేశంతో మంగళవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహజ ఎన్నికలకు తీసిపోని విధంగా 2024 మాదిరి ఎన్నికలు నిర్వహించి విద్యార్థులకు భారత ఎన్నికల నిర్వహణ పై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు .నాగరాజు,రవి కుమార్ స్వరూపారాణి , వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు జి దేవరాజు ఎం శేఖర్ విజయలక్ష్మి సంధ్యారాణి లు దేవేందర్ రాజ్ ఉన్నారు.

విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

-డీఈవో కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్ కర్నూల్ గురుకులాలు ఫుడ్ పాయిజన్ కు నిలయాలుగా మారాయి. ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాల్లో విద్యార్థులు ఉండాలంటే వణుకు పుడుతుంది.నిన్న జరిగిన ఘటన నాగనూల్ కస్తూర్బా కళాశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యి ముగ్గురు విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. ఇలా రోజురోజుకు జిల్లా కేంద్రంలో అనేకమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఉడికి ఉడకని పురుగులతో కూడిన రాళ్లతో కూడిన దొడ్డు బియ్యం, నూకలతో కూడిన అన్నం తిని విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ ,గురుకుల పాఠశాలలో చాలావరకు పారిశుద్ధ్యం లోపించి తద్వారా ఈగలు దోమలు పెరిగి విద్యార్థులు అనారోగ్యల పాలవుతున్నారు. గురుకులాలు అనారోగ్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారి విలవిలలాడుతున్నాయి. గురుకుల పాఠశాలు అద్దె భవనంలో కాకుండా నూతన భవనాలను ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ తీన్మార్ మల్లన్న టీం కోరడం జరిగింది. ఫుడ్ పాయిజన్ లాంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకూడదని డీఈఓ కి నాగర్ కర్నూల్ తీన్మార్ మల్లన్న టీం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు గోరంట్ల సతీష్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు పరశురాం, శివ సల్మాన్, జితేందర్ వసీం తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఉద్యమాల ద్వారానే వర్గీకరణ..

- వీరస్వామి మాదిగ సీనియర్ నాయకులు

నవతెలంగాణ వెల్దండ

ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరుకోవడం మాదిగల ఉద్యమాల ద్వారానే సాధ్యమైందని వ్యవసాయం మాదిగ అన్నారు. మంగళవారం వెల్దండలో ఏర్పాటు చేసిన మాదిగల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఎన్ని శక్తులు అడ్డు తగిలిన వర్గీకరణ ఆగదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భీముని వీరస్వామీ అన్నారు. మంద కృష్ణ మాదిగను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నల్ల కండు వానే ధరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ సాధించారని సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీ కరణ చట్టబద్ధ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నగారు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడంజరుగుతుందన్నారు.సమావేశంలో సీనియర్ నాయకులు కిరణ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్య క్షులు మీసాల అంజన్న ,మండల మాదిగ ఐక్యవేదిక అధ్యక్షులు పోలే రాజు మాదిగ, పుల్లయ్య , బెంచ్ అంజయ్య , శ్రీను ,బైరాపురం జంగయ్య ,భరత్ , క్రిస్టల్ , పెద్దయ్య,తిరుపతయ్య , అంజయ్య పోలే అశోక్ , జంగయ్య ,రాజు, నారాయణ , శ్రీను, బాల్ జంగయ్య పాల్గొన్నారు.

మతం ముసుగులో అయ్యప్ప స్వాముల ఫ్లెక్సీల ధ్వంసం

- ధ్వంసం చేసిన దుండగునిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాముల రాస్తారోకో
- సీఐ కనకయ్య హామీతో ధర్నా విరమించిన అయ్యప్ప మాలధారణ స్వాములు





నవతెలంగాణ బిజినేపల్లి

మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మతం ముసుగులో ఓ వ్యక్తి అయ్యప్ప మాలధారణ స్వామ లు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి చిత్ర పటం ముద్రించి ఉన్న ఫ్లెక్సీని సోమవారం అర్ధరాత్రి ధ్వంసం చేసి కాళ్ళతో తొక్కి హిందువులు వ నోభావాలను దెబ్బతీసిన దుండగునిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అయ్యప్ప మాలధారణ స్వాములు, అంజనేయ మాలధారణ స్వావ ఋలు, హిందువాహిని, భజరంగ్ దళ్ తదితర సంఘాల సభ్యులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా పలువురు అయ్యప్ప మాలధారణ స్వాములు మాట్లాడుతూ గతంలో కూడా హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వికృత చేష్టాలకు పాల్పడిన దుండగుడే మరోసారి ఫ్లెక్సీలను ధ్వంసం చేయడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తించడాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎనమిది సంవత్సరాల క్రితం చౌరస్తాలో ఉన్న రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల మనోభావాలను కించపర్చిన వ్యక్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలకు ఎవ్వరు పాల్పడకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐ కనకయ్య గౌడ్ అసభ్యకరకంగా ప్రవర్తించి అయ్యప్ప స్వాముల మనోభావాలు కించపర్చేలా వ్యవహారించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, జైలుకు పంపుతామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ర్యాలీగా పోలీసు స్టేషన్కు వెళ్ళిన స్వాములను స్వంత పూచికత్తపై విడుదల చేశారు. ఆయన వెంట బిజినేపల్లి ఎస్ఐ శ్రీనివాసులు, నాగర్కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్, తిమ్మాజీపేట, తాడూరు ఎస్ఐలు, ఏఎస్ఐలు శ్రీనివాసులు, సయ్యద్ ఆలీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

-ఫ్లెక్సీ ధ్వంసం చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఇతర మతాలకు చెందిన వ్యక్తులను కాని, వారు ఆరాధించే దేవుళ్ళను ముద్రించిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసి కాళ్ళతో తొక్కడం వంటి అనుచిత చర్యలను ముస్లిం మైనార్టీ సంఘాలు తీవ్రంగా ఖండిస్తాయని ఆసంఘం నాయ కులు అన్నారు. పరమత సహనం, తోటి హిందు వుల, క్రిస్టియన్ల నమ్మకాలను, వారి భావనలను గౌరవి ంచాలని ఖురాన్ బోధిస్తుందని అన్నారు. అన్యమతస్తులపై అనుచితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని పోలీసులను కోరారు..

బల్మూరు గ్రామపంచాయతీ రికార్డులు సీజ్



నవతెలంగాణ - బల్మూరు

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ఆర్టిఐ ఫిర్యాదు మేరకు మంగళవారం గ్రామపంచాయతీ రికార్డులను సంబంధిత అధికారులు సీజ్ చేశారు. ఇందులో భాగంగా పై అధికారుల ఎంక్వయిరీ మేరకు రూ. 3,55,18,543/-అవినీతి జరిగిందని కౌన్సిల్ ఫర్ సిటిజర్ రైట్స్ సంస్థ నుండి ఆర్టిఐ యాక్ట్ 2(%ఐ%)(1) ప్రకారము ప్రకారం బల్మూర్ మండలం గ్రామపంచాయతీ లో నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు రికార్డుల తనిఖీలు పాల్గొని విచారణ నిర్వహించారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ మరియు వివిధ శాఖలకు ఈ ఫైనల్ రిపోర్ట్స్ అందజేయడం జరిగిందని ఇచ్చిన ఫైనల్ రిపోర్టు ప్రకారం మంగళవారం ఎంక్వైరీ అధికారులు ఎంపీ ఓ, డి ఎల్ పి ఓ, బల్మూరు కార్యదర్శి, మాజీ సర్పంచ్ మాజీ కార్యద ర్శులు అయిన వజ్ర లింగం, వెంకటేష్, కళావతి, రాజు, చందర్ గ్రామపంచాయతీకి వచ్చి రికార్డులు సీజ్ చేసుకొనివెళ్లారు. వీటిపై విచారణ ఉంటుందని అధికారం తెలిపా. రికార్డుల తనిఖీ మరియు ఎంక్వయిరీ రిపోర్ట్ లో హాజరైన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థవారు చరణ్ కాంత్, రికార్డుల ఇన్స్పెక్షన్ ఇంచార్జ్ ఏపీ అండ్ తెలంగాణ మరియు సెంట్రల్ కమిటీ మెంబర్ మిద్దెల శివప్రసాద్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మరియు రికార్డులు ఇన్స్పెక్షన్ టీమ్ మెంబర్ వెంకట్ రెడ్డి, బోట్క బాలరాజ్, బత్తుల విష్ణు ప్రజలు పాల్గొన్నారు. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు డిఎల్పిఓ కార్యాలయానికి వెళ్లి నిష్పక్ష పాతంగా ఎంక్వైరీ జరిపించాలని ఈ అవినీతిలో బాధ్యులైన వ్యక్తులను అధికారులను కఠినంగా శిక్షించాలని లేనిచో ప్రాసెస్ ప్రకారము రిపోర్టు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థకు అందజేయాలని పిటిషన్ ఇచ్చామని సంస్థ సభ్యులు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనకు పకడ్బందీ ఏర్పాట్లు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 ,13వతేదీల్లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జిల్లాస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించ నున్నట్లు డీఈఓ ఎ. రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం కోసం సంబంధిత అధికారులతో డిఇఓ రమేష్ కుమార్ సమీక్షించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో 300 నుంచి 400 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1000 మంది విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిబాల వైజ్ఞానిక ప్రదర్శనలను విజయ వంతం చేసేందుకు 16 రకాల టీమ్లను ఏర్పాటు చేశామని తెలి పారు. వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యా ర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యు లను డిఇఓ ఆదేశించారు.ఈనెల 11వ తేదీన బుధ వారం ఉదయం 11 గంటలకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారం భించనున్నట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీన నిర్వహించే ముగి ంపు కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్య అతిథులతో వైజ్ఞానిక ప్రదర్శనలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ప్రదర్శనలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్టు డిఇఓ తెలిపారు. విద్యాశాఖ అధికారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పై విద్యార్థులకు అవగాహన

నవ తెలంగాణ కందనూలు

పత్రికా ప్రకటన రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా (జి సబితా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ వారు హాజరై ప్రసంగిస్తూ మానవ హక్కుల పరిరక్షణకు హక్కులు అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా ఏట డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం గా ప్రపంచమంతా పాటిస్తుంది మానవ హక్కులు అనేవి ఆర్థిక సామాజిక సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి సమానత్వం కుల జాతి వివక్ష మతం లేకుండా సమాజాన్ని నిర్మిన్చాలి మానవ హక్కులు పరిరక్షణకు 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి సర్వజన మానవ హక్కుల దినంగా ఆమోదించింది మానవ హక్కులను మనం నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూడడం ముఖ్య ఉద్దేశం హక్కుల విధంగానే ప్రతి పౌరుడు బాధ్యతలు కూడా ఉంటాయి హక్కులు బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే సమాజం ఎంతో సంతోషదాయకంగా ఉంటుంది మానవ హక్కులు ప్రధాన లక్ష్యం జాతి వర్ణ లింగ కుల మత రాజకీయ ఇతర కారణాలతో వివక్ష లేని జీవితం గడపాలి క్రూరత్వం వ్యక్తి చాకిరి బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం మనము ఏ ప్రాంతంలో అయినా జీవించే హక్కు విద్య హక్కు పిల్లలకు స్వేచ్ఛ భావ ప్రకటన స్వాతంత్ర్య హక్కుఉండాలి ఎదుటివారు ఎవరైనా మన హక్కులకు భంగం కలిగించినట్లు అయితే రాష్ట్రంలో మానవ హక్కుల కమిషన్ ఉంటుందన్నారు. అందులో ఫిర్యాదు చేసుకోవచ్చు అలాగే దేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఉంటుంది అందులో ఫిర్యాదు చేసుకోవచ్చు కొంతమంది మేధావులు సంఘసంస్కర్తలు కృషి ఫలితంగా మానవ హక్కుల దినం ఉద్భవించింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ డిఎస్పి శ్రీనివాస్ సిఐ కనకయ్య గౌడ్ న్యాయవాదులు మధుసూదన్ రావు ఎస్ఆర్ సత్యనారాయణ శ్యాం ప్రసాద్ రావు గవర్నమెంట్ హై స్కూల్ హెడ్మాస్టర్ రాంజీ సంస్థ సిబ్బంది ఎం కేశవ రెడ్డి ,రాజు ,బాలరాజు ,వంశీ ,నాగరాజు ,విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు, పాల్గొన్నారు.